


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

సోమవారం, 13 అక్టోబర్ 2025

పేజీలు 12





# పాలన అస్తవ్యస్తం..

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పాలన అస్తవ్యస్తంగా మారింది. పేరుకు మాత్రమే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన సూపరింటెండెంట్ ఆర్ ఎం ఓ లు డిప్యూటీ కలెక్టర్ వ్యవహారం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇష్టానుసారమైన విధుల వ్యవహారంపై కనీసం నోరు మెదపకుండా కళ్ళున్న చూడలేని దౌర్భాగ్యమైన పరిస్థితి ఆసుపత్రిలో కొనసాగుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇష్టానుసారంగా మామూళ్ల మత్తులో తూగుతున్న సంబంధిత అధికార యంత్రాంగం పై వారి వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## అనధికారుల పెత్తనం..

- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
- సూపరింటెండెంట్ ఆర్ఎంఓలు డిప్యూటీ కలెక్టర్
- నామ మాత్రపు డిప్యూటీ కలెక్టర్
- కనీస అవగాహన లేకుండా వ్యవహారం
- సమస్యలపై స్పందన కరువు
- ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసారు
- ఇబ్బందులు పడుతున్న రోగులు

02

**అనంతపురం, మేజర్ న్యూస్**

ప్రధాన విధానాలైన రోగుల బాధలను పట్టించుకునే నాధులే కరువయ్యారు. ప్రభుత్వ సొమ్ముతో ప్రజా ఆరోగ్యానికి వినియోగించాల్సిన సొమ్ముతో తమ క్యాబిన్లను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుకొని అసలు అర్హతలేని వారు ఆసుపత్రిలో ఇష్టానుసారంగా పెత్తనం చెలాయిస్తుంటె వీరు కళ్ళున్న కబోదిలుగా మారిపోయారు. కిందిస్థాయి ఉద్యోగులే టార్గెట్ గా చేసుకుని ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్న వీరు తమ ఆదాయమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదే విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కనీసం వాటిపై అవగాహన కూడా వీరికి లేదని ఇష్టమొచ్చినట్లు వీరిపై విమర్శలు చేస్తున్నారు. అధికార దర్పం చూపించడం తప్ప ఆసుపత్రి అంటే కనీస అవగాహన వీరికి లేదని మండిపడుతున్నారు. గత నెల రోజుల నుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పర్యవేక్షించని అధికారులు రోగుల బాధలు ఏ విధంగా తీరుస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోటు చేసుకుంటున్నా అనేక పరిణామాలకు వీరే



## అనంతపురం డీఎస్పీ ఆఫీస్ ముందు!!

# కళ్యాణదుర్గానికి చెందిన ఇద్దరు దంపతులు ఆందోళన!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** తమకు రావలసిన రూ.18 లక్షలు మోసం చేశారని, తమకు న్యాయం జరగకపోతే ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని కళ్యాణదుర్గంకి చెందిన అశోక్, అశ్వినీలు ఆవేదన చేశారు. కళ్యాణదుర్గంలో తమకు న్యాయం జరగలేదని, అనంతపురం నగరానికి వచ్చి, డీఎస్పీ ఆఫీస్ ముందు వాపోయారు. తమకి న్యాయం చేయాలని తీవ్ర స్థాయిలో, కన్నీటి పర్యంతమ య్యారు. రెండో పట్టణ పోలీసులు న్యాయం చేస్తామని భరోసా నిచ్చి, అదుపులోకి తీసుకొని స్టేషన్‌కి తరలించారు.

## ట్రస్ట్ సౌజన్యంతో డే, నైట్ విజన్ డ్రోన్లు ఏర్పాటు..

08



## పెన్నహోబిలం ఆలయ పాలన అస్తవ్యస్తం..

అసహనం వ్యక్తం చేస్తున్న భక్తజనం

- ఇంచార్జ్ పాలనతో నెలకొన్న ఇక్కట్లు
- లోపించిన అద్దె గదుల నిర్వహణ
- టెంకాయలు అధిక ధరలకు అమ్మినా పట్టించుకోని దేవాదాయ అధికారులు
- ధర్మకర్తల మండలి ఏర్పాటుపై స్పష్టత కరువు

04



- వైసీపీ హయాంలో మెడికల్ కాలేజీలు “గోడలకు పరిమితం
- పీపీపీ ను తప్పుగా ప్రచారం చేస్తున్న వైసీపీ నేతలు
- హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ
- జర్నలిస్టులపై దుర్భాషలాడిన ఎంపిడీవో పై చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బాలకృష్ణకు వినతి

# సాంకేతికతతో రేషన్ పంపిణీ పటిష్టం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్:**
ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశ పెట్టడం ద్వారా పౌర సరఫరాల వ్యవస్థలో కొత్త అధ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రస్తుత రేషన్ కార్డుల స్థానంలో క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను చిలమత్తూరు మండలం తుమ్మలకుంట గ్రామంలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యమిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, కుటుంబ సభ్యుల వివరాలు, రేషన్ సరుకులు పొందే దుకాణా డీలర్ వివరాలతో ఏటీఎం కార్డు సైజులో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందన్నారు.

మిగతా 3లో



## పీపీపీ విధానంపై చర్చకి వైసీపీ సిద్ధమా

జగన్‌కి.. సీఎం చంద్రబాబుకు.. నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

05

# పాలన అస్తవ్యస్తం...

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రధాన కారణమంటూ విమర్శిస్తున్నారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం సందిగ్ధంగా మారిందని విమర్శిస్తున్నారు. ఆయా విభాగాలకు సంబంధించి కనీసం వైద్యులు అందుబాటులో లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వీరు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వారి పట్ల వీరికి నెలనెలా మామూలు అందుతున్నాయని విమర్శిస్తున్నారు. ప్రధాన అధికారి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహించకుండా ప్రైవేటు బాట పట్టారని ఆయనను ఆదర్శంగా తీసుకుని మిగతా వైద్యులు కూడా వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం సర్వత్ర సందిగ్ధంగా మారింది అంటూ విమర్శిస్తున్నారు.

## ఆలూరు సాంబశివారెడ్డిని కలిసిన రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు



శింగనమల,మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశానికి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము కనకరాం హాజరయ్యారు. సమావేశం అనంతరం వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేయాలని తెలియజేయడం జరిగింది.

## ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సేవలను ప్రశంసించిన ఐపిఎస్ తాజా, మాజీ అధికారులు

**ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్న ఐపిఎస్ అధికారి నారాయణ నాయక్, మాజీ అధికారి ప్రవీణ్ కుమార్**

**బద్దే నాయక్ సేవలు రెండు రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు ప్రశంసలు**





కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సేవలను తాజా ఐపీ ఎస్ అధికారి నారాయణ నాయక్, మాజీ ఐపీ ఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ ప్రశంసించారు. ఆదివారం హైదరాబాద్ లోని వారి కార్యాలయం లో ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బద్దే నాయక్ అరుదైన గౌరవం దక్కింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా బద్దే నాయక్ చేస్తున్న సామాజిక సేవలను చూస్తున్నామని వారు తెలిపారు. బలహీన వర్గాల కుటుంబాలలో జన్మించిన పేదలకు సాయం చేయాలన్న ఆలోచన రావడం చాలా గొప్ప మనసుకు నిదర్శనం బద్దే నాయక్ అని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబాలలో సమస్యలు వస్తే పట్టించుకోని ఈ రోజుల్లో సాటి మనిషికి సాయం చేయాలన్న నీ ఆలోచన చాలా గొప్పదని వారు ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులను కొనియాడారు. ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు మరింతగా విస్తృతం చేయాలని, అవసరమైతే తాము కూడా సాయ సహకారం అందిస్తామని తెలియజేశారు. ఖచ్చితంగా కళ్యాణదుర్గం లోని ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాన్ని త్వరలో సందర్శిస్తామని, తొందరలో ఒక సేవా కార్యక్రమంలో పాల్గొంటామని తెలియజేశారు. అనంతరం ఐపిఎస్ అధికారి నారాయణ నాయక్, మాజీ అధికారి ప్రవీణ్ కుమార్ కు ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బద్దే నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## వికలాంగుల వెరిఫికేషన్ పారదర్శకంగా చేయాలి

**ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి డిమాండ్**



అనంతపురం, మేజర్ న్యూస్: సదరం సర్టిఫికేట్స్ లో అప్పీలు చేసుకున్న దివ్యాంగులందరికీ పారదర్శకంగా తనిఖీలు చేసి సర్టిఫికెట్లు మంజూరు చేయాలి.ఈరోజు ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్ ని ప్లాట్ నెంబర్ : 99, సంత్ గురు రవిదాస్ కాలనీ, ఉప్పరపల్లి పంచాయతీలో దివ్యాంగుల ఆఫీసు నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి అనంత జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతపురం జిల్లా వ్యాప్తంగా గత ఆగస్టు నెలలో 9600 మందికి పింఛన్ నిలుపుదల నోటీసులను ఆయా సచివాలయాల ద్వారా దివ్యాంగులకు నోటీసులను అందజేసింది. అయితే ఇందులో ఎంతోమంది అర్హత కలిగిన దివ్యాంగులు ఉండటంతో ఇదే ఆగస్టు నెలలో దివ్యాంగుల సంఘాల ఆధ్వర్యంలో 21వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించడం జరిగింది. దీనికి స్పందించిన ప్రభుత్వం మరొకసారి ఎంపీడీవో,మున్సిపల్ ఆఫీసులకు అప్పీళ్లకు అవకాశం కల్పించింది. ఇందులో 9600 మందికి గాను 8690 మంది అప్పీళ్లకు వెళ్లడం జరిగింది. వీరందరికీ బుధ, గురు, శుక్రవారాల్లో కేటాయించిన హాస్పిటల్స్ లో పున పరిశీలన చేస్తూ ఉన్నారు. ఈసారైనా అర్హత కలిగిన దివ్యాంగులకు ఎటువంటి పరిస్థితుల్లోనూ పింఛన్ పోకూడదు అనేది మా అసోసియేషన్ తరఫున వాదన. దయచేసి అందరికి పారదర్శకంగా పింఛలను చెక్ చేసి సదరం సర్టిఫికెట్స్ అందజేసి యధావిధిగా పింఛన్లు అందజేయాలి. ఈ కార్యక్రమంలో బదిర సంఘం జిల్లా అధ్యక్షుడు పక్కీరప్ప, గుంతకల్, తాడిపత్రి, సింగనమల నియోజకవర్గం అధ్యక్షులు సర్వేష్, రామిరెడ్డి, ఈశ్వర్ మరియు వికలాంగుల సహాయకుడు సుధాకర్ తో పాటు ఈసీ మెంబర్లు నరేంద్ర, శ్రీనివాసులు, రాజు, శివన్న, షరీఫ్ ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.

## మెట్టు గోవింద్ రెడ్డిని పరామర్శించిన వైకాపా నాయకులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: వైకాపా నేత, రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, రాయదుర్గం వైకాపా సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి అనారోగ్య కారణంగా బెంగళూరు కార్పొరేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకుని, డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చిన సందర్భంగా బెంగళూరులో తమ నివాసం నందు మెట్టు గోవిందరెడ్డి నియోజవర్గ వ్యాప్తంగా నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ.. మెట్టు గోవింద్ రెడ్డి ఆరోగ్యం త్వరలోనే కోలుకొని నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తాడంటూ నాయకులు పిలుపునిచ్చారు. మెట్టును పరామర్శించిన వారిలో బొమ్మనహల్ మండల కన్వీనర్ రామాంజనేయులు, జడ్పిటిసి లోకేష్ సర్పంచ్ కృష్ణ, ప్రభాకర్ గౌడ నుంకేష్, మురడి మురళీధర్ రెడ్డి, నియోజక వర్గం సోషల్ మీడియా కన్వీనర్ మురడి రవీంద్రారెడ్డి, శివయ్య వంశీ రాజప్ప తదితరులు పరామర్శించారు.

## ఉరవకొండ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎంపిక

**కమిటీ అధ్యక్షులుగా జమీల్ బాషా, ప్రధాన కార్యదర్శిగా ఎర్రిస్వామి**



ఉరవకొండ, మేజర్ న్యూస్: ఉరవకొండ జర్నలిస్టు యూని యన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్ వేదికగా ఉరవకొండ జర్నలిస్ట్ యూనియన్ ఏర్పాటుకు అందరూ ఏకగ్రీవంగా తమ మద్దతు ప్రకటించడంతో కమిటీ ఖరారైంది. నూతనంగా ఎన్నికైన ఉరవకొండ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీ వివరాలు అధ్యక్షులుగా జమీల్ బాషా, ప్రధాన కార్యదర్శి బోయ ఎర్రిస్వామి, ఉపాధ్యక్షులు నరసింహ నాయక్, సాల్మన్ రాజు, సలహాదారులు తలారి శేఖర్, బాల చంద్ర, సహాయ కార్యదర్శులు రేగాటి భీమప్ప, మీసుగ కార్తీక్, కోశాధికారిగా భోగాల సుధాకర్ మిగతా వారు కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. జర్నలిస్టుల సంక్షేమం కోరుతూ, వృత్తి విలువలను కాపాడడం కోసం నూతన జర్నలిస్ట్ కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. కొత్త కార్యవర్గానికి యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## తప్పుడు సమాచారంతో పిజిఆర్ఎస్ క్లోజ్

**సంబంధంలేని ఫోటోతో ఫిర్యాదు ముగించిన అధికారులు**

**ఉన్నత అధికారులనే బోల్తా కొట్టించిన అధికారి**

కుందుర్పి, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలు నేరుగా అధికారులకు, ఉన్నతస్థాయి అధికారులకు అందాలన్న మంచి సంకల్పంతో పిజిఆర్ఎస్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని ప్రతి సోమవారం రాష్ట్ర ప్రభుత్వం మండల, డివిజన్, జిల్లా స్థాయి కార్యాలయాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. దీని ద్వారా అధికారులు నేరుగా ప్రజల సమస్యను తెలుసుకుని కిందిస్థాయి ఉద్యోగుల ద్వారా వాటి పరిష్కారానికి సులువుగా ఉంటుందనే ముఖ్య ఉద్దేశం. అయితే కొందరి అధికారుల నిర్లక్ష్యం కారణంగానో, ప్రజా సమస్యలు పరిష్కరించడం ఇష్టంలేని కారణంగానో ప్రజా సమస్యల పరిష్కార వేదికను తప్పు పట్టించడం వల్ల ప్రజలు నష్టపోతున్నారు. అలాంటి సంఘటన కుందుర్పి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామానికి చెందిన మంజునాథ్ ఒక సమస్యపై పిజిఆర్ఎస్ ద్వారా ( ఫిర్యాదు నెంబర్ 2025090722) ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశాడు తన సమస్య పరిష్కారం అవుతుందని గంపెడు ఆశతో ఉన్న మంజునాథ్ కు అధికారుల నిర్లక్ష్యంతో ఒక షాక్ ఇచ్చారు. ఫిర్యాదు చేసిన మంజునాథ్ వద్దకువెళ్లి సమస్యపై చర్చించి దానిని పరిష్కరించిన తర్వాత ఫిర్యాదు దారుడితో కలిసి సమస్య పరిష్కారం అయ్యింది అంటూ ఫోటో తీసి పిజిఆర్ఎస్ లో అప్లై చేయాల్సిన అధికారులు పప్పులో కాలేశారు. ఈ ఫిర్యాదుకు ఎలాంటి సంబంధం లేని మరో వ్యక్తి ఫోటోను ఆన్లైన్లో అప్లై చేసి సమస్య పరిష్కారమైందంటూ ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక పంపారు. నీ సమస్య పరిష్కారం అయ్యింది అంటూ మంజునాథ్ మొబైల్ (9494732065)కు మేసేజ్ ద్వారా సమాచారం రావడంతో కంగుతిన్న మంజునాథ్ తిరిగి ఫిర్యాదును పిజిఆర్ ద్వారా అగ్రికల్చర్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు మేజర్ న్యూస్ వద్ద మంజునాథ్ వాపోయారు. సమస్యను పరిష్కరించాలని ఉన్నత అధికారుల నుండి ఆదేశాలు వచ్చినప్పుడు సమస్యను పరిష్కరించకపోగా ఉన్నత స్థాయి అధికారులకు సైతం తప్పుడు సమాచారాన్ని ఇచ్చి సమస్య పరిష్కారం అయ్యింది అంటూ వారికి నివేదించడం పట్ల అటు ప్రభుత్వాన్ని, ఇటు అధికారులను మోసం చేసినట్టేనా కదా, అలాంటి అధికారి తీరుపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూ ఇలాంటి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కుందుర్పిలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



కుందుర్పి, మేజర్ న్యూస్ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ ఎస్ ఎస్) వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలలో భాగంలో మండల కేంద్రంలో విజయదశమి వేడుకలు సీనియర్ నాయకులు ఆదినారాయణ, గంగాధర ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామ్మూర్తి, నరేష్ శాస్త్రిలు మాట్లాడుతూ 1925 సెప్టెంబర్ 27న ఏర్పడిన ఆర్ఎస్ఎస్ ప్రారంభ ప్రేరణ, హిందూ సమాజాన్ని ఐక్యత కోసం వ్యక్తిత్వ శిక్షణ మరియు హిందూ క్రమశిక్షణను పెంపొందించడం అన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో అనేక మంది ప్రాణాలర్పించారని, హిందూ జాతీయవాద సంస్థగా ఎదిగింది, దాని సైద్ధాంతిక విశ్వాసాలను వ్యాప్తి చేయడానికి అనేక పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు మరియు అనేక అనుబంధ సంస్థలను ఏర్పాటు చేయడానికి దారి తీసింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సమాజానికి ముఖ్య విషయాలను పాటించాలని సూచించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, గంగాధర్, శివశంకర్, వెంకటేష్, కిష్టప్ప, బాలు, శివ, గురు, వీరేష్, మంజు యాదవ్, వన్నూరుస్వామి రమేష్, రాజశేఖర్, రవి, కిరణ్ కుమార్, పురుషోత్తం, మంజు, మల్లికార్జున, దిలీప్ కుమార్, రమేష్, ఉమామహేశ్వర్, మల్లి, శ్రీనివాసులు, ఓబులేష్, ఆదర్శ్, మంజు, శేఖర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాంకేతికతతో రేషన్ పంపిణీ పటిష్టం

▸▸ మొదటి పేజీ తరువాయి

రేషన్ విధానాన్ని పటిష్ట పరచి ఎండియు వాహనాల స్థానంలో డీలర్ వ్యవస్థను పునరుద్ధరించి వృద్ధులు, వికలాంగుల ఇంటికే నేరుగా రేషన్ సరుకులు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, సరుకులు అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు చెప్పారు.

**వైసీపీ హయాంలో మెడికల్ కాలేజీలు "గోడలకు పరిమితం"**

తుమ్మలకుంటలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గ్రామస్థులతో మమేకమై కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేసిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంపై కఠిన విమర్శలు గుప్పించారు. "వైసీపీ హయాంలో మెడికల్ కాలేజీలు కేవలం గోడలకే పరిమితమ య్యాయని" ఆయన పేర్కొన్నారు. పీపీపీ (ప్రభుత్వ పర్యవేక్షణ లో ప్రైవేటీకరణ) ను వైసీపీ నేతలు తప్పు గా అర్థం చేసుకుని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని హెచ్చరించారు. మళ్లీ అధికారంలోకి రావాలనే తపనతో టీడీపీపై అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజల విశ్వాసం బలం అని, వారి సంక్షేమం, అభివృద్ధే టీడీపీ లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, సురేంద్ర బాబు, కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రంగారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్,టీడీపీ రాష్ట్ర సెక్రటరీ అంజనప్ప, కోడికొండ బాలాజీ, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, సింగిల్ విండో చైర్మన్ చెన్నమ్మ, టీడీపీ యువ నాయకులు మల్లి కార్జున, రాజు, గౌరీశంకర్,ఎన్ బి కె మూర్తి, ముద్దన్న గంగాధర్, నంది సప్ప, కలిమ్, డీలర్ అది మూర్తి, మల్లి రెడ్డి, విజయ్, టీడీపీ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో అవినీతిపై విచారణ చేయండి

జర్నలిస్టులపై దుర్భాషణ లు ఆడిన ఎంపీడీవో పై ఎమ్మెల్యే బాలకృష్ణ కు వినతి పత్రం అందజేసిన స్థానిక పాత్రికేయులు చిలమత్తూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్తు నిధుల దుర్వినియోగం చోటు చేసిందని స్థానిక విలేకరులు ఎమ్మెల్యే బాలకృష్ణ కి వినతి పత్రం సమర్పించారు. ఎంపీడీవో రమణమూర్తి వ్యక్తిగత ప్రయోజనాల కోసం నిధులు వారి బిల్లులు పెట్టి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆర్టీఐ ద్వారా అడిగిన సమాచారం ఇవ్వక, విలేకర్లపై దుర్భాషలు, అనుచిత వాఖ్యాలు చేశారని విలేకరులకు తెలిపారు. ఆ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అలాగే ఇంటి పన్నులు, బిల్లింగ్, కరెంట్ కనెక్షన్ లో అక్రమాలు, ఉపాధి హామీ పథకంలో అవినీతి వంటి అంశాలపై విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విలేకర్లు కోరారు. ఈ కార్యక్రమం లో పాత్రికేయులు ఆంజనేయులు, పవన్, శంకర, నాగార్జున, సురేంద్ర రెడ్డి, షాకీర్, రుద్రేష్, వేణు, విశ్వనాథ్, శివకుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** వాల్మీకి జయంతి వేడుకలను ఆది వారం హీరేహాళ్ మండల కేంద్రంలో వాల్మీకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాల్మీకి మహర్షి ప్రతిమను పెట్టి ఊరేగించారు.. ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నాయకుడు మా కాశి వెంకటేష్ ఆధ్వర్యంలో వాల్మీకు లు ట్రాక్టర్ లో ఊరేగింపు చేపట్టారు. అనంతరం వాల్మీకులు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి అందరివాడని, రామా యణాన్ని రాసిన కవిగా, ఆది కవిగా పేరుగాంచిన వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించుకోవడం వాల్మీకులు చేసుకున్న పండుగగా వివరించారు ... ఈ కార్యక్రమంలో వాల్మీకులు మా కసి వెంకటేష్, టిడిపి వన్నూరు స్వామి, మాకాసి సిద్దయ్య, పైగేరి గోపాల్, పైగేరి దేవరాజు, మాకాసి నల్లయ్య, నల్లబండ్ల వంద్రప్ప, నాగ, మాకాసి బసవరాజు, కనికి రి వన్నూరు స్వామి, గంట వెంకటేశులు,రామకృష్ణ, పెద్ద ఎత్తున వాల్మీకులు పాల్గొన్నారు.



# వాల్మీకి జయంతి ఉత్సవాలపై సమీక్ష

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఈనెల 7వ తేదీన రాయదుర్గం పట్టణంలో అంగరంగవైభవంగా నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలపై వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప ఆధ్వర్యంలో ఆదివారం వాల్మీకి కళ్యాణ మండపంలో పునః సమీక్షించారు. జరిగిన వేడుకలు, నియో జకవర్గం నలుమూలల నుండి తరలివచ్చిన వాల్మీకి బాంధవులు మరియు వాల్మీకి వేడుకలు జరిగిన తీరు పై నియోజకవర్గ ప్రజల్లో వెలువడిన అభిప్రా యాల గురించి అడిగి తెలుసుకున్నారు. మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయని అన్ని వర్గాల ప్రజల నుండి ప్రశంసలు వచ్చాయని వివిధ మండలాల నుండి వచ్చిన వాల్మీకి సోదరులు తెలిపారు. అలాగే వాల్మీకి జయంతి రోజున ప్రారంభించిన కళ్యాణ మండపం నిర్వహణపై చర్చించారు. వాల్మీకి జయంతి ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ బండికిష్టప్ప అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో సేవా సమితి గౌరవాధ్యక్షులు విశ్రాంత డీఈ రామాంజినేయులు, ఉపాధ్యక్షులు మలకన్న, కార్యదర్శి ఎస్టీ సిద్దప్ప, ప్రధాన సలహాదారు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు పైతోట రఘు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి జోగప్ప, అజయ్ టైలర్ రఘు, పైతోట ముత్తయ్య, ట్రాక్టర్ తిప్పేస్వామి, ముద్దల రామాంజినేయులు, ఎన్. శ్రీనివాసులు, పాండు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** సంఘ మండల కేంద్రంగా ఆదివారం ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ఆర్ఎస్ఎస్ (ఆర్ ఎస్ ఎస్) శతాబ్ది ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉరాల కుమార్ పాల్గొనడం జరిగినది. 100 సంవత్సరాలు విజయవంతంగా కష్ట నష్టాలను ఓర్చుకుని ప్రాణ త్యాగాలతో ఆర్ ఎస్ ఎస్ ను పటిష్టం చేసిన ఎందరో కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ నిస్వార్థ దేశ సేవకు క్రమశిక్షణకు మారుపేరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా నరేష్ రెడ్డి పాల్గొన్నారు. వీరు ఆర్ఎస్ఎస్ లో జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ గా బాధ్యత నిర్వహిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ దేశ సేవలో వివిధ రకాల క్లిష్ట సమయాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పాల్గొనిందని దేశంలో ఎన్నో ధార్మిక కార్యక్రమాలు నిర్వహించిందని, ఈరోజు అర ఎస్ ఎస్ దాదాపు 40 అనుబంధ సంస్థలను కలిగి దేశ విదేశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలియజేశారు. భారతదేశం విశ్వ గురు స్థానం చేరి, దేశం పునర్వైభవం పొందాలని ఇది వ్యక్తి నిర్మాణం ద్వారానే సాధ్యమని అందుకే భారతదేశంలోని పౌరులకు దేశభక్తి నిస్వార్థ సేవ క్రమశిక్షణ లాంటి ఉత్తమ లక్షణాలను



ఆర్ఎస్ఎస్ అలవారిస్తోందని తెలియజేశారు. ఈ 100 సంవత్సరాల సందర్భంగా ఈ ఉత్సవంలో పాల్గొన్న మనందరం ఎంతో అదృష్టవంతులు మనం కూడా ఎటువంటి వృత్తులు వ్యాపారాలు ఉద్యోగాలు చేస్తున్నా దేశం కోసం సంఘం కోసం ఒక గంట పాటు సమయం వెచ్చించి మనం కూడా ఆర్ ఎస్ ఎస్ కార్యక్రమాల్లో పాల్గొని మిగతా వాళ్ళను కూడా పాల్గొనేలా చేయాలని సూచించారు. ఈ 100 సంవత్సరాల సందర్భంగా ఆర్ఎస్ఎస్ అట్టడుగు గ్రామస్థాయి వరకు కూడా తీసుకువెళ్లాలని సూచించారు. కుటుంబ ప్రబోధన్, హిందూ సమ్మేళనాలు, విశిష్ట వ్యక్తుల సమావేశాలు, యువకుల సమ్మేళనాలుం ఇలాంటి ఈ సంవత్సరంలో జరిగే కార్యక్రమాల గురించి తెలియజేశారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ప్రతి మనిషికి ప్రతి హృదయానికి ఆర్ఎస్ఎస్ యొక్క దేశ సేవలు ధార్మిక సేవలు తెలియజేసే బాధ్యత మనందరం తీసుకోవాలని సూచించారు.

## ఆదివారం ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇల వేల్పుగా విరాజిల్లు తున్న ముత్యాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగా రాజు వేకువ జామున అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. పలు గ్రామాల నుంచి భక్తు లు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వా మివారిని దర్శించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు స్వామివారికి మొక్కులు నెరవేర్చారు.

## కళ్యాణదుర్గం ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** తాలూకా ఎపి ఎన్జీజిఓ అసోసియేషన్ ఎన్నికలు పట్టణం లోని ఎపి ఎన్జీజిఓ హోమ్ లో నిర్వహించడం జరిగినది. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జిల్లా కోశాధికారి ఏ ప్రవీణ్ కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించడం జరిగినది. ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నికలలో అధ్యక్ష, కార్యదర్శులుగా తిరుపాలయ్య, రాకేష్ లతో పాటు మిగతా కార్యవర్గం అందరిని ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మాధవ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి చంద్రశేఖర రెడ్డి, డి చంద్రమోహన్, జిల్లా వుమెన్ వింగ్ చైర్మన్ ఎస్ జమీలా బేగం పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుపై హర్షం



**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండలంలోని మాలాపురం గ్రా మంలో 8000 వోల్టుల సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో తెదేపా మండల కన్వీనర్ మారయ్య, స్థానిక టిడిపి శ్రేణులు, ప్రజలు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ గతంలో 5000 వోల్టుల సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్ తో వోల్టేజ్ సమస్యతో తీవ్రమైన ఇబ్బందులు నెలకొన్నాయని గుర్తు చేశారు. సమస్యను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా నాయకులు పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకోవడంతో వారు స్పందించినట్లు గుర్తు చేశారు. దీంతో 5000 వోల్టుల సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్ స్థానంలో 8000 వోల్టుల సామర్థ్యం కలిగిన కొత్త ట్రాన్స్ఫార్మర్ను మంజూరు చేయించినట్లు తెలిపారు. దీంతో విద్యుత్ ఓల్టేజ్ సమస్య పరిష్కారమైనట్లు,తెదేపా నాయకులు, ప్రజల తరపున రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్, నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు పార్టీ మండల కన్వీనర్ మారయ్య తెలిపారు.

## నేడే కుందుర్పిలో రచ్చబండ కార్యక్రమం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక మార్కెట్ సమీపంలో నేడు సోమవారం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ కురుబ హనుమంతరాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య హాజరవుతున్నారని ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్సీపీ శ్రేణులు, మండల ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# ఏడీఈ వెంకటసుబ్బయ్య మరణ వార్త విని కంటతడి పెట్టుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

### ఏడిఈ కుమారునికి ఉద్యోగం, కుటుంబానికి రావాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం - ఎమ్మెల్యే సురేంద్రబాబు



ఏడిఈ వెంకటసుబ్బయ్య (ఫైల్ ఫోటో)



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** ఏడిఈ వెంకటసుబ్బయ్య కళ్యాణదుర్గం నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్నారు. నిన్న రాత్రి వారి స్వగ్రామం కడపలో చాతి నొప్పి వచ్చి హఠాత్ మరణం చెందారు. ఏడిఈ వెంకటసుబ్బయ్య మరణ వార్త విని ఎమ్మెల్యే సురేంద్రబాబు కంటతడి పెట్టుకున్నారు. అనంతరం ఏడిఈ కుటుంబ సభ్యులతో మాట్లాడి అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణదుర్గం పట్టణంలో ఏడిఈ వెంకటసుబ్బయ్య అంకితభావంతో పని చేసేవారిని, విద్యుత్ శాఖలో ఎలాంటి సమస్యలు రాకుండా పనిచేసే వాడున్నాడు. రైతులకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి పనిచేసేవాడున్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, తిరుపతి సిఎండి సంతోష్ రావులతో మాట్లాడి ఏడిఈ కుమారునికి తండ్రి ఉద్యోగం వచ్చేలా చూస్తానని ఏడిఈ కుటుంబానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు భరోసా కల్పించారు. ఏడిఈ వెంకట్ సుబ్బారావు కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ అన్ని త్వరలో అందిస్తామని, ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే సురేంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం ఎడిఈ వెంకటసుబ్బయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు.



# పెన్నహోబిలం ఆలయ పాలన అస్తవ్యస్తం..





**ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ పాలన అస్తవ్యస్తంగా తయారైందని భక్తజనం నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత కొంతకాలంగా జిల్లా దేవదాయ శాఖ సహాయ కమిషనర్ ఇన్చార్జ్ బాధ్యతలు తీసుకోవడంతో దేవాలయంలో పలు కార్యక్రమాల నిర్వహణలో ఇక్కట్లు నెలకొన్నాయి. అంతకుమునుపు బాధ్యతల్లో ఉన్న దేవాలయ కార్యనిర్వాహణాధికారి గత నెల ఆగస్టు 28వ తేదీ నుంచి రెండు నెలల పాటు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు.**

- అసహనం వ్యక్తం చేస్తున్న భక్తజనం
- ఇంచార్జ్ పాలనతో నెలకొన్న ఇక్కట్లు
- లోపించిన అద్దె గదుల నిర్వహణ
- టెంకాయలు అధిక ధరలకు అమ్మినా పట్టించుకోని దేవాదాయ అధికారులు
- ధర్మకర్తల మండలి ఏర్పాటుపై స్పష్టత కరువు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాజకీయ ఒత్తిళ్లతోనే ఆయనను సెలువుపై పంపారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇంచార్జ్ దేవాలయ కార్యనిర్వాహణాధికారి చుట్టపు చూపుగా విధులకు హాజరవుతున్నారు. దీంతో ఆలయ సిబ్బంది పనితీరు పట్ల కనీస పర్యవేక్షణ కరువైంది. నిత్యం వారు ఆడిందే ఆట, పాడిందే పాట అన్న చందంగా పాలన సాగుతోంది. ప్రతి శని, ఆదివారాలతో పాటు పెళ్లి ముహూర్తాల వేళ భక్తుల రద్దీ ఇక్కడ అధికంగా ఉంటుంది. అద్దె గదులు కోసం భక్తులు నానా తంటాలు పడుతుంటారు. అద్దె గదుల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో భక్తులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. కనీసం గదుల్లో మరుగుదొడ్లు కూడా సక్రమంగా లేకపోవడంతో బహిర్భూమికి, ఇతర అవసరాలకు ఆరు బయటకి వెళ్లాల్సిన దుస్థితిని మహిళలు భరించలేక అసహనం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల నుంచి అద్దె గదల కు మాత్రం నగదును ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. వారు మరో అడుగు ముందుకేసి అద్దె గదుల నుంచి క్లీనింగ్ చార్జీల పేరుతో అడ్డదిడ్డంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఒక్కొక్క గది నుంచి రూ.100ల నుంచి రూ.200ల అదనంగా వసూలు చేస్తూ ఇలా పోగైన క్లీనింగ్ చార్జీల నగదును తమ జేబుల్లో నింపుకొని జల్సాలకు తెర తీస్తున్నారని తోటి సిబ్బంది ఆరోపిస్తున్నారు. అద్దె గదులు కొన్నింటిని తమ సొంతం అన్నట్టుగా రికార్డుల్లో చూపకుండా వసూలైన నగదును పక్కదారి పట్టిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రూ.500లు చెల్లించాల్సిన పెళ్లి రసీదుకు అదనంగా మరో రూ.100లు దోచేసి అక్రమాలకు పాల్పడుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అద్దె గదుల నిర్వహణ లోపించడంతో భక్తులు ఆలయ సిబ్బందితో వాగ్వాదానికి దిగిన సందర్భాలు లేకపోలేదు. గుత్తేదారు టెంకాయలు అధిక ధరలకు అమ్మినా దేవాదాయ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఆలయ సిబ్బంది గుత్తేదారుతో కుమ్మక్కైనట్లు భక్తాదులు విమర్శిస్తున్నారు. దేవాదాయ శాఖ నుంచి కనీసం ఆలయ ధర్మ కర్తల మండలి ఏర్పాటుపై స్పష్టత కరువైందని, అన్నిచోట్ల పాలక మండళ్ల బాధ్యతలు తీసుకున్నారని, ఇక్కడ ధర్మకర్తల మండలికి దరఖాస్తులు కూడా సమర్పించని దుస్థితి నెలకొందని పలువురు వాపోతున్నారు. ఆలయ పాలన చక్కబెట్టాలంటే పూర్తి బాధ్యతలు నిర్వర్తించే దేవాలయ కార్య నిర్వహణ అధికారితో పాటు ఆలయ ధర్మకర్తల మండలి ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఉన్నత స్థాయి దేవదాయ శాఖ అధికారులను భక్తులు కోరుతున్నారు.

**వివరణ :**


అద్దె గదుల నిర్వహణపై దేవాలయ ఇంచార్జ్ కార్యనిర్వాహణాధికారిని వివరణ కోరగా రికార్డులు పరిశీలించి ఎలాంటి అవకతవకలు జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## కాపురాక్స్ అడ్మిన్ గా పసుపులేటి లక్ష్మినారాయణ

**బలిజల అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా**

**బలిజలందర్నీ ఏకతాటిపై తెచ్చేందుకు కృషి చేస్తా**





**సింగనమల పిసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్:** ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లా బలిజ సంఘీయులతో ఏర్పాటు చేసిన కాప్స్ రాక్స్ జిల్లా సమావేశానికి యంగ్ ఇండియా, కాప్ రాక్స్ ఫౌండర్ పెద్దిరెడ్డి శివభాస్కర్ హాజరై సామాజికవర్గం స్థితిగతులపై చర్చించారు. అనంతరం నార్పల మండలానికి చెందిన పసుపులేటి లక్ష్మి నారాయణను మండల అడ్మిన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పసుపులేటి లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఫౌండర్ పెద్దిరెడ్డి శివభాస్కర్ సూచనల మేరకు, ఉమ్మడి జిల్లా అడ్మిన్ పసుపులేటి రమేష్ రాయల్ సహకారంతో మండలంలోని బలిజ కుటుంబీకులందరినీ ఏకతాటిపైకి చేర్చి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం టౌన్ బ్యాంక్ ఛైర్మెన్ జేఎల్ మురళీధర్, రామాంజనేయులు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పురం అభివృద్ధికి విశేష కృషి చేయాలి

**మున్సిపాలిటీ సమీక్షలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**



**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణం వేగవంతంగా అభివృద్ధి చెందడానికి తన వంతు కృషి చేస్తానని అయితే అందరూ అధికారులు సమిష్టిగా పనిచేసి ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు దుర్వినియోగం కాకుండా సక్రమంగా వినియోగించి, అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాలని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున ఇతర అధికారులతో కలిసి హిందూపురం మున్సిపాలిటీ సమీక్ష నిర్వహించారు. శాఖాపరంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాలలో జరుగుతున్నటువంటి అభివృద్ధి గురించి వారు ఎమ్మెల్యేకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన రూ. 92 కోట్ల పనులను నవంబర్ మొదటి వారంలో మొదలు పెట్టేలా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. రూ.18 కోట్ల 50 లక్షలతో హిందూపురం మున్సిపాలిటీ నూతన కార్యాలయం అలాగే గుడ్డం కోనేరు సంబంధించిన నూతన కోనేరు నిర్మాణం డీపీఆర్‌లు, వేగవంతంగా ప్రభుత్వాన్ని పంపి శాఖా పరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. పట్టణ పరిశుభ్రత ప్రజాఆరోగ్యం వాటిపై శ్రద్ధ కనుపరచాలన్నారు అలాగే ఎల్ఆర్ఎస్ స్కీమ్ ద్వారా లేఔట్‌ల క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని తెలిపారు. సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ప్రజలకు చైతన్యం కలిగించాలని తెలిపారు.

## ఎక్సైజ్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమంలో పాల్గొనండి

**కార్యకర్తలకు పిలుపునిచ్చిన సమన్వయకర్త తలారి రంగయ్య**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయం వద్ద సోమవారం మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య కల్తీ మద్యం అరికట్టాలని, బెల్ట్ షాప్ లేకుండా చేయాలని డిమాండ్ చేస్తూ ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి కార్యకర్తలు నాయకులు విరివిగా పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కుందుర్పి కంబదూర్ మండలాలలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగంగా నిర్వహిస్తున్న రచ్చబండ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొనాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తలారి రంగయ్య పిలుపునిచ్చారు.

# పీపీపీ విధానంపై చర్చ వైసీపీ సిద్ధమా

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పీపీపీ విధానం అమలు

ప్రజలకు నిరంతరం అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్య పెట్టడం జగన్ నైజం

మద్యపానం నిషేధం అమలు చేస్తామని చెప్పి ప్రజల సొమ్మును అడ్డగోలుగా దోచుకున్నారు

సీఎం చంద్రబాబు కు.. జగన్ కి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్ :** వైసిపి గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో మెడిసిన్ విద్యార్థుల భవిష్యత్తు అంధకార మైందని, పిపిపి విధానం 90 దశకం లోనే ఉందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్య విద్యార్థులు నష్ట పోకూడదని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పీపీపీ విధానం అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వైసీపీ నిర్వాకం వల్ల వైద్య విద్యార్థులు నష్టపోయారని, దీనిపై జగన్మోహన్ రెడ్డి చర్చకు సిద్ధమా అంటూ ఎమ్మెల్యే సవాల్ విసిరారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం పెంచక పోగా, కేవలం బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి చేసింది లేదని, కనీసం రోడ్లకు మట్టిని కూడా వేయలేదంటూ విమర్శించారు. ప్రజలకు నిరంతరం అబద్ధాలు చెప్పడం, మభ్యపెట్టడం జగన్మోహన్ రెడ్డి నైజమని ఘాటుగా విమర్శించారు. వైసిపి హయాంలో రోడ్లు, మంచినీళ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని నాడు గొప్పలు చెప్పారని, కానీ అధికారంలోకి వచ్చాక ప్రజల సొమ్మును అడ్డుగోలుగా దోచుకున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో ఉపాధ్యాయులను క్యూలో నుంచి వారి చేత మద్యం అమ్మకాలు సాగించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అంటూ విమర్శించారు. మద్యం దుకాణాలు ద్వారా జగన్మోహన్ రెడ్డి, భారతి దోచుకున్నారని ఆరోపించారు. నకిలీ మద్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణం స్పందించి, తీసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, జగన్మోహన్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న సమయంలో కియా పరిశ్రమ లో సైతం వసూళ్లకు పాల్పడిన ఘనత వైసిపికి చెల్లిందంటూ విమర్శించారు. అలాగే ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు కోసం అప్పట్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫీజులు రద్దు చేసిన ఘనత టిడిపికే దక్కుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఎంతో మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే వివరించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు బాసటగా ఉండేందుకు రాష్ట్రంలో అనేక ఇంజనీరింగ్ కళాశాలలు ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతోని ఎంతో మంది ఉన్నత విద్యా ర్థులు అమెరికా, ఇతర దేశాలలోని కంపెనీల్లో ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఇళ్ల నిర్మాణాల్లో ఎమ్మెల్యేలు డబ్బులు వసూలు చేస్తున్నారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని, దీనిపై ప్రకాష్ రెడ్డి కదిరికి చర్చకు రావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో ఓడిపోతే మీసాలు తీసేస్తానన్న ప్రకాష్ రెడ్డి .. మీసాలు తీసేసి రాజకీయాలు చేయాలని ఎమ్మెల్యే కందికుంట హితవు పలికారు. సమావేశంలో కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, ఇతర నాయకులు పాల్గొన్నారు.







## ఆసక్తి గా క్రికెట్ పోటీలు

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు ఆసక్తిగా జరిగాయి. ఉదయం జరిగిన మ్యాచ్ లో అండర్ 19 జట్టు 30 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 140 పరుగులు చేశారు. షాదాన్ 72 గణేష్ 48 పరుగు లు చేశారు. యుక్తి బౌలింగ్ లో రాణించి 5 వికెట్లు తీశారు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన సీనియర్ జట్టు సంతోష్ 45 ప్రణయ్ 30 కౌశిక్ 20 అందరు రాణించడంతో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యం అందుకున్నారు. గనీమ్ 2 వికెట్లు తీశారు. మధ్యాహ్నం మ్యాచ్ పేరెంట్స్ టీం, కోచింగ్ క్యాంపు పిల్లల మధ్య జరిగిన పేరెంట్స్ టీం 16 ఓవర్లలో 130 పరుగులు చెశారు. గణేష్ 26 నాగరాజు 20 పరుగులు చేశారు. లక్ష్య సాధన లో కోచింగ్ క్యాంపు జూనియర్ జట్టు విజయం సాధించింది. పిల్లలతో తల్లిదండ్రులు క్రికెట్ లో పోటీపడి మంచి క్రీడా స్ఫూర్తి వాతావరణం లో జరగడం అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో క్రికెట్ కోచ్ నజీర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో వెలగని సోలార్ లైట్స్



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో మారుమూల వీధుల లో ఏర్పాటుచేసిన సోలార్ లైట్లు వెలగడం లేదు. సోలార్ లైట్స్ ఏర్పాటు చేశారు కానీ, ప్రస్తుతం మరమ్మ త్తులకు వచ్చాయని మరమ్మతులు చేయని కారణంగా నంబుల పూలకుంట అంధ కారంలో ఉంటోంది. ప్రజాప్రతినిధులు, అధికార దృష్టికి పలుమార్లు తెలిపిన ప్రయోజనం లేదని తెలిపారు. సూర్యుడు అస్తమిస్తే గ్రామంలో అంధకారంలోఉంటుందని తెలిపారు. రాత్రి సమయంలో విషపురుగులతో భయ భ్రాంతులకు గురవు తున్నారని, గ్రామం లోని ప్రజలు, ప్రజా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా నైనా ఉన్నత అధికారుల చొరవ చూపి సోలార్ లైట్లు వెలుగులు నింపాలని తెలిపారు.

# అప్పులు తెచ్చి హయ్యర్ ఆప్షన్ కు డబ్బులు చెల్లించాం

❖ కొత్త ఫించన్ ఇంతవరకు ఇవ్వలేదు

❖ రిటైర్డు ఉద్యోగుల ఆవేదన


**కదిరి, మేజర్ న్యూస్:** ఎటువంటి ఫించన్ సదుపాయం లేని ఆర్టీసీ ఉద్యోగులకు ఎంప్లాయిస్ ప్రావి డెంట్ ఫండ్ 1995 స్కీం ద్వారా కంట్రి బ్యూటరీ ఫించన్ తేది: 1995 నవంబర్ 16 నుండి పదవీ విరమణ పొందుతున్న ఉద్యో గులకు ఇస్తున్నారు. అప్పటినుండి లోయర్ ఫించన్ రూపంలో రిటైర్డు అయిన ఉద్యో గులకు నెలకు రూ.1000 లోపు ఫించన్ వస్తోంది. ఈ విషయం లో హయ్యర్ ఫించన్ ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగులు సుప్రీం కోర్టు లో ఫైల్ దాఖలు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు 8658/8659 2019 మేరకు 2014 సంవత్సరం తదుపరి రిటైర్డు అయిన ఉద్యో గులు తమకు హయ్యు ర్ ఫించన్ పొందాలం టే తాము సర్వీసులో పొందిన జీతముల మేరకు వ్యత్యాస అమౌంట్స్ లను జమ చేయాలని 2022 నవంబర్ 4న సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ తీర్పు మేరకు కదిరి డిపో నందు దాదాపు 118 మంది హయ్యర్ ఫించన్ కై బయట వ్యక్తులచే అత్యధిక వడ్డీలు తెచ్చి జమ చేశారు. తాము జమ చేసి, ఏడాది గడుస్తు న్నా చాల మందికి నూతన హయ్యర్ ఫించన్ లను ప్రావి డెంట్ ఫండ్ కడప వారు మంజూరు చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు వాపోతు న్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక, వెంటాడు తున్న ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలతో సతమతమవుతున్నారు. ఒక ఉద్యోగి షమీవుల్లా ఖాన్, ఎడిసి రూ.6,00,000 లు కట్టి హయ్యర్ ఫించన్ రాకుండానే మృతి చెందాడు. ఇప్పటికైన ప్రావిడెంట్ ఫండ్ అథారిటీ వారు ఈ విషయం లో స్పందించి వెంటనే తమకు నూతన పెన్షన్ , అరియర్స్ లను చెల్లించి ఆదుకోవాలని కోరుచున్నారు.




### పెన్షన్ కోసం ఎదురుచూపు..

మోక హరిమోహన్, పదవీ విరమణ ఉద్యోగుల సంక్షేమ సంఘము ప్రదాన సలహాదారుడు కదిరి డిపో చాలి, చాలని ఫించన్ తో బ్రతుకులు భారమై పోతున్న సమయం లో అధిక మొత్తం లో ఫించన్ ఇస్తామని సుప్రీం కోర్టు తీర్పు మేరకు గత రెండు సంవత్సరములుగా కదిరి డిపో నందు అప్పుచేసి జమ చేసిన ఉద్యోగులకు ఇంత వరకు నూతన పింఛను రాకపోవడం చాల భాదకరము. కొంత మంది నూతన ఫించన్ తీసుకోకుం డానే మరణించారు. పి.ఎఫ్ ఆఫీసు, కడప వారికి ఎన్ని ఫిర్యా దులు చేసిననూ స్పందించలేదు. బర్కత్ పూర ఆఫీసు కు ఎన్ని సార్లు వెళ్ళిననూ అధికారులు స్పందించలేదు. చాలమంది అప్పులు పాలయ్యారు. కొందరు అప్పులు వాళ్ళకు బయపడి కదిరి పట్ట ణం ను వీడి బయట తల దాచుకుంటు న్నారు. కనీసం ఇప్పటికైన పి.ఎఫ్ అధికారులు రిటైర్డు ఉద్యోగులకు నూతన ఫించన్ తో పాటు, అరియర్స్ ను ఇవ్వాలని డిమాండు చేశారు. వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నాం

### ఈ నెలలో నా కుమార్తె పెళ్లి కోసం పెట్టుకున్నాను



◆ *నేను **పి.ప్రభుశేఖర్,** డిపో క్లర్క్ గా కళ్యాణదుర్గం డిపో నందు పని చేస్తూ 2016 నవంబర్ 30న పదవి విరమణ చేశాను. నేను రూ.2,71,901 లను డిడి రూపం లో 2024 జూన్ 1న చెల్లించాను. ఇప్పుడు నాకు కేవలం రూ.2621 లు ఫించన్ వస్తోంది. నేను అప్పు లు తెచ్చి కట్టాను. ప్రతి నెల వడ్డీలు కట్టుచు న్నాను. నాకు ఆరోగ్య సమస్యలు వున్నాయి. అరియర్స్ కోసం ఏడాదిగా ఎదురు చూస్తున్నాను. కావున ఇప్పటికైన పి.ఎఫ్ ఆధికారులు నా నూతన ఫించన్ తో పాటు అరియర్స్ ను వెంటనే ఇవ్వాలి.*



◆ *నా పేరు **ఖాదర్ బాష,** నేను హిందూపురం డిపో నందు అసిస్టెంట్ డిపో క్లర్క్ గా రిటైర్డు అయినాను. నేను 2024 లో రిటైర్డు అయినాను. నేను రూ.5,01026.00 లు డిడి రూపములో డబ్బు కట్టినాను. నాకు నా భార్యకు ఆరోగ్య సమస్యలు వున్నాయి. ఇప్పుడు నాకు కేవలం రూ.3755.00 లు ఫించన్ వస్తోంది. సొంత ఇల్లు లేదు. నేను అప్పు చేసి, నెలనెల వడ్డీ తో ఈ అమౌంట్ ను కట్టాను. కావున నా విషయం లో పి.ఎఫ్ ఆధికారు లు హయ్యర్ ఫించన్ తో పాటు, అరియర్స్ ను వెంటనే మంజూరు చేయాలి.*

### అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు.. పింఛన్ కోసం ఎదురు చూపు



◆ *నా పేరు **షేక్ జలీల్,** నేను ఆర్టీసీ లో మెకా నిక్ గా 2016 లో పదవి విరమణ పొందాను. నేను హయ్యర్ ఫించన్ కు రూ.3,70.880 లు 2014 డిసెంబర్ 1 జమ చేశాను. నాకు గుండె సమస్యలు వున్నాయి. నా వద్ద డబ్బులేకపోతే...బయట వ్యక్తులచే అప్పు తెచ్చి చెల్లించాను. నెలకు నాకు రూ.10,000 మందులకు ఖర్చు అవుతున్నది. నేను రోజు ఎదురుచూ స్తున్నాను. కాని నాకు నూతన ఫించన్ రాలేదు. ఇప్పుడు నాకు రూ.1800 లు ఫించన్ వస్తోంది. కావున నా విషయం లో పి.ఎఫ్ అధికారులు హయ్యర్ ఫించన్తో పాటు, అరియర్స్ ను వెంటనే మంజూరు చేయాలి.*



◆ *నేను **జి.అబ్బాస్ అలీఖాన్,** సీనియర్ అసిస్టెంట్ గా 2025 మే 31నపదవి విరమణ చేశాను. నేను రూ.7,35,840 లను డిడి రూపం లో 2025 ఏప్రిల్ 3న చెల్లించాను. ఇప్పుడు నాకు కేవలం రూ.4861 లు ఫించన్ వస్తోంది. ఈ నెలలో నాకుమార్తె పెళ్ళి పెట్టుకున్నాను. కనీసం నాకు ఈ నూతన ఫించన్, అరియర్స్ మంజూరు చేస్తే..నా సమస్యలు తీరేవి. వడ్డీలు కట్టలేక అప్పులు పాలవు తున్నాను. పి.ఎఫ్ వారు నాకు వెంటనే నూతన ఫించన్ మంజూరు చేయాలని వేడుకున్నాడు.*

## ఆర్థిక సహాయం అందించిన మారుతి ప్రసాద్



లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోగల పి సడ్లపల్లి గ్రామంలో నివసిస్తున్న చంద్రకళ కుమారుడు అనారోగ్యంతో బెంగళూరులో చికిత్స పొందుతున్నాడు ఈ విషయాన్ని తెలుసుకున్న టిడిపి నాయకుడు మారుతి ప్రసాద్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తనవంతుగా పదివేల రూపాయల నగదును అందించారు, చంద్రకళ కుమారుడు త్వరగా కోలుకొని ఇంటికి రావాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో న్యాయవాది శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : హిందూపురం నియోజకవర్గ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నియోజకవర్గ పర్యటన సందర్భంగా శనివారం ఎమ్మెల్యే పురం కు వచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జి లక్ష్మీనారాయణ యాదవ్, వినయ్, సూరి తదితరులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేలను కలిశారు. సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అంద జేయడంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ఎమ్మెల్యే బాలకృష్ణకు బహుకరించారు.

## ఘనంగా పరిగి వేణుగోపాలరావు జన్మదిన వేడుకలు



పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని బిజెపి కార్యాలయంలో ఆదివారం దివ్య ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు బిజెపి నాయకులు కర్ణాటక హైకోర్టు అడ్వకేట్ పరిగి వేణుగోపాలరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ట్రస్ట్ ద్వారా విద్య,క్రీడలలో నైపుణ్యం చాటుతున్న పేద ప్రజలకు నగదు సాయం చేస్తూ ఉన్నత స్థానానికి చేరుకునే విధంగా ప్రోత్సహించి అనారోగ్య సమస్యలతో ఉన్న పేదలకు ఆర్థిక సాయం ఆలయాలకు విరాళాలు అందజేస్తూ జిల్లా వ్యాప్తంగా బీజేపీ పార్టీలో వివిధ కార్యక్రమాలతో ముందుకు వెళ్తూ సొంత గ్రామాన్ని అభివృద్ధి వైపుకు తీసుకెళు న్నారు. పుట్టినరోజు సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి అందరికీ అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో పరిగి బిజెపి మండల అధ్యక్షుడు మూర్తి బద్రి శివ చంద్రారెడ్డి మూర్తి 108మూర్తి శివ హరిప్రసాద్ నవీన్ వెంకటేష్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఆహ్వానం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండల వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి కుమారుడు అమర్నాథ్ రెడ్డి వివాహ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ సమక్షంలో పెద్దలు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మరియు రాజంపేట పార్లమెంట్ సభ్యులు ఉమ్మడి అనంతపురం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, పెనుకొండ మండల ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, కోనాపురం వెంకట్రామిరెడ్డి, శంకరప్ప, నాగభూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయానికి గురైన పార్టీశ్రేణుల కొరకై డిజిటల్ బుక్

**వైస్సార్సీపి నాయకుల సమక్షంలో క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణ.**

**నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప.**



**గుడిబండ, మేజర్ న్యూస్:** కూటమి పాలనలో అన్యాయానికి గురైన వైయస్ఆర్సీపీ కార్యకర్తలు, సామాన్య ప్రజల కోసం పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ లాంచ్ చేశారని నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప తెలిపారు. మండల కేంద్రంలోని వైస్సార్ సర్కిల్ వద్ద ఆదివారం వైయస్ఆర్సీపీ డిజిటల్ బుక్ క్యూర్ కోడ్ పోస్టర్లను ఈరలక్కప్ప ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ, వైయస్ ఆర్సీపీ శ్రేణులను ఇబ్బంది పెట్టే వారికి భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని, పార్టీ అధినేత జగనన్న అండగా ఉంటారని పార్టీ నాయకులకు ఆయన భరోసా కల్పించారు. ప్రజాప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలి కానీ దురదృష్టవశాత్తు ఏపీలో చంద్రబాబు కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా అరాచక పాలన సాగుతోందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్ఆర్సీపీ హయాంలో పనిచేసిన అధికారులపై అక్రమ కేసులు పెడుతూ, అనాగరికంగా వ్యవహరిస్తున్నారన్నారు. సోషల్ మీడియా వారిని వదిలిపెట్టడం లేదని వారిపై కూడా అక్రమ కేసు పెడుతున్నారన్నారు. ఎప్పటికప్పుడు కోర్టులు అక్షింతలు వేస్తున్నా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదన్నారు. వైయస్ఆర్సీపీలో ఇకపై కార్యకర్తలకే పెద్దపీట ఉంటుందని కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్‌లో చర్యలు ఖాయమన్నారు. ఎక్కడున్నా వారిని చట్టం ముందు నిలబెడతామన్నారు. ఎవరికి అన్యాయం జరిగినా 'డిజిటల్ బుక్'లో నమోదు చేయవచ్చన్నారు. "డీబీ.డబ్ల్యూఈవైయస్ఆర్సీపీ.కామ్" అనే వెబ్‌సైట్‌లో గానీ, 040-49171718 నంబర్‌కు కాల్ చేసి గానీ ఫిర్యాదు చేయవచ్చన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే అందరిపై చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి బి శివకుమార్, తాళికేర మద్దన్న, మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి ఎల్ యంజారేగౌడ్, స్థానిక పంచాయతీ సర్పంచ్ జి బి కరుణాకర్, తదితర పంచాయతీల నుండి వచ్చిన ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన పంచాయతీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రంలో ప్రతి రైతు నమోదు చేసుకోండి. ఏ డి ఏ లక్ష్మీ నాయక్



రామగిరి మేజర్ న్యూస్: రైతు సేవ కేంద్రంలో రైతులు నమోదు చేసుకోవాలని ధర్మవరం ఏ డి ఏ లక్ష్మానాయక్ పేర్కొన్నారు. ఆదివారం రామగిరి మండలంలోని నసనకోట రైతు సేవా కేంద్రం నందు ఏడిఏ ధర్మవరం లక్ష్మానాయక్ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ నెల 26 వ తేదీలోపల ఖచ్చితంగా పంట వేసిన ప్రతి రైతు నమోదు చేయించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

## ఆర్ఎస్ఎస్ హిందూ స్థాపన మూలాల బలోపేతమే... రాష్ట్రీయ స్వయం సేవక్

**24శాఖలతో పునాది... గోరంట మాధవరాయ ఆలయ రంగంలో ఆర్ఎస్ఎస్ శత జయంతి వేడుకలు**

**ముఖ్యఅతిథిగా హాజరైన వక్త కిషోర్ జి, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర**



గోరంట్ల, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా హిందుత్వ సమాజాన్ని బలోపేతం చేయడం కోసమే రాష్ట్రీయ స్వయంసేవక్ ఉద్భవించిందని ఆర్ఎస్ఎస్ వక్త కిషోర్ జి అభిప్రాయపడ్డారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గోరంట్ల పట్టణంలోని మాధవరాయని ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ వక్త కిషోర్ జి, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆర్ఎస్ఎస్ జెండా ఆవిష్కరణ అనంతరం వక్తలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా హిందుత్వం బలోపేతం కోసం ఆర్ఎస్ఎస్ స్థాపించబడిందని అనంతరం 24 శాఖలతో విస్తరించబడిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే భారతీయ జనతా పార్టీ సైతం స్థాపించబడిందని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, ఆర్ఎస్ఎస్ నాయకులు దేవి స్వామి, హరినాథ్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు విద్యా మందిర్ నరసింహులు, జవులి లక్ష్మీనారాయణ, బైసాని శ్రీనివాస్ గుప్తా, అన్నపూర్ణ ఆదినారాయణ, బిజెపి నాయకులు పూల గంగాధర్, శంకర్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీ దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట, కోడిపందాల స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

**- 9 మంది జూదరులు అరెస్టు**

**- జూదరులందరూ వైసీపీ చెందిన వారే**

**- రూ1,77,500 నగదు 9సెల్ ఫోన్లు స్వాధీనం**



ధర్మవరం టౌన్/ ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణ మండల పరిధిలో పేకాట కోడిపందాల స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి 9 మందిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్ పర్యవేక్షణలో పట్టణంలోని వై జంక్షన్ సమీపంలో, బాల్ రెడ్డి వైన్ షాప్ పక్కన ఉన్న బిల్డింగ్ పైన పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ధర్మవరం వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ తమ సిబ్బందితో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి 9 మంది పేకాటరాయలను అరెస్టు చేయడంతో పాటు రూ 1,77,800 నగదును , 9 సెల్ ఫోన్లు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని, వీరందరూ వైసిపి కి చెందిన వారిని, అరెస్ట్ అయిన వారిలో ఓబిరెడ్డి, అశోక్, వెంకటేశు, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య, లక్ష్మీనారాయణ, కుళ్లాయప్ప, మురళీధర్ రెడ్డి వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ధర్మవరం రూరల్ పరిధిలోని ఏలుకుంట్ల గ్రామ సమీపంలో కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు రూరల్ ఎస్సై శ్రీనివాసులు తన సిబ్బందితో వెళ్లి 11 ద్విచక్ర వాహనాలు 250 రూపాయలు నగదు ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పోలీస్ కమీషనర్ సజ్జనా ర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిటిడి ఆలయ ధర్మకర్త గోవిందరాజులు.




మడకశిర, మేజర్ న్యూస్: హైదరాబాద్ మహానగరంలోని పోలీస్ కమిషనర్ సిపి సజ్జనార్ ను ఆదివారం కమిషనర్ కార్యాలయం లో రోళ్ల మండలం కొత్తపాలెం గ్రామంలో ఉన్న టిటిడి ఆలయ ధర్మకర్త గోవిందరాజులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ సజ్జనార్ కు ఆయన శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్ర శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమావేశం



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల లో1988-89 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పట్టణంలోని ఎన్జీవో హెూం నందు ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి మస్తాన్ అధ్యక్షత వహించారు. పూర్వపు విద్యార్థులు నాటి పాత జ్ఞాపకా లను నెమరు వేసుకో వడం జరిగింది. అనంతరం మిత్రు లం దరికీ కమిటీగా ఏర్పా టు చేసుకోవడం జరిగింది. కమిటీ గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడిగా శ్రీనాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గవ్వల శ్రీనివాస్, కృష్ణ నాయక్, లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఆదినారాయణ, కార్యదర్శిగా మద్దిలేటి, అమర్నాథ్ రెడ్డి, కిషోర్ కుమార్ ,అబ్దుల్, మాలిక్, సమన్వయకర్త గా రమణారెడ్డి, సలహాదారుగా ఇస్మాయిల్ (కౌన్సిలర్) నాగేంద్ర, జిలాన్, డి. బాబా తో పాటు మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో ఫిరోజ్, ఉస్మాన్, నాగేంద్ర, నాసిర్ తదితరులు పాల్గొన్నారు. రోజుల్లో పాఠశాల అభివృద్ధి కోసం తాము కమిటీగా ఏర్పడి సహాయం అందించడానికి కృషి చేస్తామని వారి పేర్కొన్నారు.

# కష్టాల్లో ఆదుకోవడమే స్నేహితుల లక్షణం



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998%-% 99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం తమ పాఠశాలను సందర్శించి అపూర్వ కలయిక నిర్వహిం చారు. 25 ఏళ్ల తర్వాత పాత స్నేహితులను తిరిగి కలుసుకున్న విద్యార్థులు ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమ గురువులను ఘనంగా సన్మానించి పాత జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకో వడం గురువులకు గర్వకారణం. ఉద్యోగాలతో పాటు సమాజ సేవలో కూడా భాగస్వాములు గా నిలవాలని సూచించారు.విద్యార్థులు మాట్లాడుతూ ఈ కలయిక ద్వారా పాత స్నేహితులను ఒక్క చోట చేర్చి అనుభవాలను పంచుకోవడానికి, అవసర సమయాల్లో పరస్పర సహాయం చేసుకోవడానికి మంచి వేదిక లభించింది. ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు ఒకరికొకరు అండగా ఉండాలన్నది ఈ కలయిక ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, వేమనారాయణ, కరిముల్లా, రవి, భాస్కర్‌లతోపాటు అలనాటి విద్యార్థులు సందీప్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, మహిధ ర్‌రెడ్డి, వెంకీ, రమేష్, నాయక్, శివకుమార్, శ్రీకాంత్, అనురాధ, నిరూపమా, కృష్ణవేణి, సుజన తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలకు హాజరైన నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని చంద్రమౌళేశ్వర స్వామి దేవస్థానం లోని వైయస్సార్సీపి సీనియర్ నాయకులు ఎగ్జిక్యూటివ్ సభ్యులు చంద్రశేఖర్ కోడలు శ్రీలేఖ రవితేజ వివాహ రిసెప్షన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తమ ఆహ్వానం మన్నించి వివాహ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు చంద్రశేఖర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు శేషాద్రి, పట్టణ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నరసింహప్ప,టీడీపల్లి రంగనాథ్, హ రే సముద్రం లక్ష్మినారాయణ, బాబు, తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే బాలకృష్ణ సన్మానించిన నాయకులు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** హిందూపురం నియోజకవర్గంలో మూడు రోజులుగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్యటిస్తూ వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుంది. ఆదివారం చిలమత్తూరు మండలం సీనియర్ నాయకులు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి, సందీశప్ప, మాజీ సర్పంచ్ అశ్వ అశ్వర్థప్ప, దేమకేతేపల్లి, అంజనప్ప కోడికొండ బాలాజీ తదితరులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు పుష్పగుచ్చం అందజేసి.. దృశ్యాలు వలు కప్పి ఘనంగా సన్మానించారు.

# 12మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్

## రూ.62వేలు నగదు స్వాధీనం, 7 ద్విచక్ర వాహనాలు సీజ్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని బిఎన్ తండా సమీపంలో అర్ధరాత్రిలో కొందరు వ్యక్తులు పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు గోరంట్ల పోలీసులు మెరుపు దాడులు చేసి పేకాటరాయులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు. ఈ సంఘటనలో 12మంది పేకాట రాయులను అరెస్ట్ చేసి వారి నుంచి 62 వేలు నగదును స్వాధీనం చేసుకొని ఏడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. బి ఎన్ తండా సమీప పొలాల్లో అర్ధరాత్రి సమయంలో పేకాట ఆడుతుండగా దాడులు జరిపినట్లు వారు తెలిపారు. మండలంలో పేకాట, జూదం ఆడినా, ఆడించిన పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# బీజేపీ నేత పోతుల సురేష్‌ను సన్మానించిన పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్





**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** పుట్టపర్తికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ పోతుల సురేష్ ని పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ తన స్వగృహానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పూల శివప్రసాద్‌ను ఈ సందర్భంగా పోతుల సురేష్ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శివప్రసాద్‌ను శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పోతుల సురేష్ మాట్లాడుతూ, పూల శివప్రసాద్ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ మాట్లాడుతూ, పోతుల సురేష్ ఆశీస్సులు, శుభాకాంక్షలు తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం, మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవంతంగా స్కాలర్ షిప్ పరీక్షలు



**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపూర్‌లో 'దీన్ దయాళ్ స్పర్శ్ యోజన' స్కాలర్‌షిప్ పరీక్షని తపాలా శాఖ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ రోజు విజయవంతంగా నిర్వహించారు. 6వ నుండి 9వ తరగతి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ పరీక్షను సూపరింటెండెంట్ ఉ. విజయ్‌కుమార్ పర్యవేక్షించారు. ఫిలాటలీపై ఆసక్తి పెంపొందించి, ప్రతిభావంతులైన వారికి నెలకు రూ.500 చొప్పున స్కాలర్‌షిప్ అందించే ఈ పరీక్షలో సాధారణ జ్ఞానం, సంస్కృతి, సైన్స్, క్రీడలు, కరెంట్ అఫైర్స్ అంశాలపై ప్రశ్నలు అడిగారు.

# సేవా భావంతో ముందుకు శ్రీనివాసులు



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** హిందూపురంలో పాంచజన్య భారతి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1000 మంది వృద్ధులకు చీరలు, ధోతీలు, దుప్పట్లు పంపిణీ చేశారు. పాంచజన్య పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. సేవా గుణంతో ప్రజలకు తోడ్పడుతున్న శ్రీనివాసులను చైర్మన్ ప్రశంసించారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య, పేదలకు విద్యా సహాయం, కరోనా సమయంలో వైద్య సహాయం వంటి సేవలు అందించిన ఆయన, "మానవసేవే మాధవసేవ" అన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

# వైద్య కళాశాలలు ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి

## జెవివి రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వైద్యకళాశాలలను పిపిపి విధానంలో తీసుకురావాలన్న ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే ఉద్యమానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని పెన్షనర్ భవనంలో ప్రజారోగ్యవేదిక, జన విజ్ఞాన వేదిక సంయుక్తం ఆధ్వర్యంలో వైద్య కళాశాలలను పిపిపి విధానంలో తీసుకురావడంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రజారోగ్య వేదిక కన్వీనర్ పిఎల్.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులతోపాటు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో తీసుకురావడం వలన పేద,సామాన్య తరగతి విద్యార్థులకే కాకుండా వైద్యం కూడా అందుబాటులో ఉండే పరిస్థితి ఉండదని చెప్పారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి నాయకులు, డిప్యూటీ మేయరు కొగటం విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి హయంలో రాష్ట్రంలో 17 కళాశాలను తీసుకొస్తే వాటిని పిపిపి విధానంలో ప్రయివేటు పరం చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ఈ నిర్ణయాన్ని రద్దు చేసుకునేవరకు పోరాటంలో తాము భాగస్వామ్యులవుతామని చెప్పారు. కాంగ్రెసు నాయకులు దాదాగాంధీ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోనున్న బిజెపి అన్నింటినీ ఆదాని, అంబానీలకు కట్టబెడుతున్నాయని విమర్శించారు. ఇదే బాటలో ఇక్కడి కూటమి ప్రభుత్వం కూడా పయనిస్తోందన్నారు. సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో ఒక్కో కళాశాలను పూర్తి చేసుకుంటూ వచ్చి ఉంటే ఈ సమస్య వచ్చి ఉండేది కాదన్నారు. అన్నింటినీ ఒకేసారి ప్రారంభించి మధ్యలో ఆగిపోవడంతో ఇప్పుడు ఈప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు అప్పగించేందుకు సిద్ధమైందన్నారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.కొండయ్య మాట్లాడుతూ పిపిపిలో విధానం వలన సామాన్య విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగానే మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వీర భద్రయ్య, డాక్టర్ ప్రసూన, డాక్టర్ భానుకిరణ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్‌వి.నాయుడు,యుటిఎఫ్ నాయకులు లింగమయ్య, ప్రజారోగ్య వేదిక నాయకులు ఎజి.రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ సౌజన్యంతో డే, నైట్ విజన్ డ్రోన్ల ఏర్పాటు..

## శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పుట్టపర్తిలో భద్రతను కట్టుదిట్టం చేస్తూ 216 కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, అధునాతన సీసీ కెమెరాలు, డే అండ్ నైట్ విజన్ డ్రోన్లతో భారీ భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సహకారంతో రూ. 1.39 లక్షల వ్యయంతో గణేష్ సర్కిల్‌లో ఆదివారం సిసి కెమెరాల ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, ఎమ్మెల్యే పల్లె సింధూర జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పాల్గొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించిన అనంతరం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ మీడియాతో మాట్లాడుతూ దేశ విదేశాల నుంచి భగవాన్ శ్రీ సత్యసాయి జయంతి ఉత్సవాలకు వీఐపీలు, వీవీఐపీలు అధిక సంఖ్యలో విచ్చేస్తారని, దాదాపు 10 లక్షల మంది దాకా భక్తులు వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉండడంతో పటిష్టమైన భద్రతా పరమైన ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన తరువాత నవంబర్ 2 నుంచి అందుబాటులోకి తీసుకొస్తామ న్నారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలను దిగ్విజయం చేసే విధంగా ప్రముఖులు, భక్తులకు తగిన భద్రత పరమైన ఏర్పాట్లు చేపడతామన్నారు. ప్రస్తుతం ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఎ.ఎన్.పి.ఆర్) కెమెరాలు 10, స్టాటిక్ కెమెరాలు 169, ఇతర కెమెరాలు 47 మొత్తం 216 కెమెరాలను పుట్టపర్తి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. పుట్టపర్తికి వచ్చే ప్రతి రూటు, పట్టణానికి చుట్టుపక్కల పది కిలోమీటర్ల లోపు ఈ కెమెరాలను అమర్చడం జరుగుతుందన్నారు. వీటిని కంట్రోల్ రూమ్ కూడా లింక్ చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటివి ఏర్పాటు రాష్ట్రంలో ఎక్కడా కూడా ఉండదని, మొదట పుట్టపర్తిలో ఏర్పాటు జరుగుతుందన్నారు. పోలీసు కంట్రోల్ రూమును కూడా అన్ని రకాల ఆధునిక సాంకేతిక సౌకర్యాలతో సిద్ధం చేస్తున్నామన్నారు. నవంబర్ 25 వరకు ఈ సీసీ కెమెరాలు, డ్రోన్లు, 24/7 గంటలు పని చేసేలా నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తారన్నారు. మున్ముందు కూడా వీటిని ఉపయోగిస్తామన్నారు. భద్రతాపరంగా ఏ చిన్న తప్పిదం కూడా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతి భద్రతల పరిరక్షించడంలో డ్రోన్లు సైతం తీసుకొస్తున్నామని, వీటిలో 2 నైట్ విజన్ డ్రోన్లను కూడా వినియోగిస్తున్నట్లు తెలిపారు. వీటిని రాష్ట్రం లో ఏ జిల్లాలో కూడా వినియోగించలేదని ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ డ్రోన్ల కోసం దాదాపు రూ. 5 లక్షల వెచ్చించి శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. వీటి సహాయంతో ప్రముఖులు, భక్తులతో పాటు, పట్టణ ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. సాంకేతిక నిఘా విభాగాన్ని పటిష్టం చేసేందుకు సహకరించిన శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజంగ్ ట్రస్టీ రత్నాకర్, ఎమ్మెల్యే పల్లె సింధూర, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కు ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ నవంబర్‌లో జరిగే సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు దేశ విదేశీ భక్తులతో పాటు ప్రధాని, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు గవర్నర్లు, విఐపిలు రానున్న నేపథ్యంలో భద్రత దృష్ట్యా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పుట్టపర్తి ప్రశాంతతను భద్రతను కాపాడేందుకు ఈ కెమెరాలు చాలా ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలియజేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



# నాగేంద్రుడి పడగన బిఎస్ఎన్ఎల్ ఆఫీస్

గుత్తి పట్టణం అనంతపురం రోడ్డు మహాత్మా కాలేజీ ఎదురుగా సర్వేనెంబర్ 411 లో కేంద్ర ప్రభుత్వంకి సంబంధించిన బిఎస్ఎన్ఎల్ శాఖకు సంబంధించిన ఆఫీస్ రూమ్‌ని విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్ గా పనిచేసే ప్రభుత్వ ఉద్యోగి నాగేంద్ర ప్రసాద్ కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ ని కట్టుకొని దర్జాగా ఉన్నాడు. ఈ స్థలము, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ రూమ్ భారత రాష్ట్రపతి పేరు మీద రిజిస్టర్ అయి ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

### దర్జాగా కబ్జా.. రాత్రికి రాత్రి హోం ఫట్..

### కోట్లకు పడగలెత్తిన విద్యుత్ లైన్ మెన్...

గుత్తి మేజర్ న్యూస్

ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తుంటే ప్రభుత్వ భూములు ఎవరు కాపాడేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నాగేంద్ర ప్రసాద్ పామిడి విద్యుత్ శాఖలో 3 నెలలు కిందట లైన్ ఇన్స్పెక్టర్‌గా జాయిన్ అయ్యి పామిడి మండలం లో డ్యూటీ కి వెళ్లకుండా ఒక మనిషిని తన అసిస్టెంట్‌గా పెట్టుకొని తనతోనే బిల్లింగ్ కొట్టించుకుంటూ డ్యూటీ సమయంలో గుత్తిలోనే ఉండి పెద్ద పెద్ద అపార్ట్మెంట్‌కు షాపింగ్ కాంప్లెక్స్, హాస్పిటల్ యజమానులతో ముడుపులు తీసుకొని వాళ్లకు సపరేట్ ట్రాన్స్ఫారం, డిపి ఏర్పాటు చేయకుండా పబ్లిక్ ట్రాన్స్ఫారం డిపిలకే కనెక్షన్లు ఇచ్చి ప్రభుత్వానికి చేరాల్సిన డబ్బుని ఏఈ, ఏడిఈ,



డిఈల అండదండలతో గండి కొడుతున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. నాగేంద్ర ప్రసాద్ 1104 యూనియన్‌ని అడ్డం పెట్టుకొని గుత్తి స్థానికుడగా ఉండి గుత్తిలోనే 20 సంవత్సరాలు పైగా గుత్తిలో జేఎల్ఎంగా , ఏఎల్‌యంగా, లైన్మెన్‌గా, లైన్ ఇన్స్పెక్టర్‌గా డ్యూటీ చేసినాడు. ఏ ప్రభుత్వ అధికారైన 5 సంవత్సరాల మించి ఒకే ఊరిలో విధులు నిర్వహించకూడదు. ఈయన యూనియన్ ని అడ్డం పెట్టుకొని కేవలం తాడిపత్రి ఒక సంవత్సరం, మిడుతూరు సబ్ స్టేషన్ లో రెండు సంవత్సరాలు ఇప్పుడు పామిడిలో కేవలం మూడు నెలలు మిగతా తన సర్వీస్ ఎంత గుత్తిలోని విధులు నిర్వహించి యూనియన్ అండతో గుత్తిలో రాజ్యం ఏలుతున్నాడు. అనంతపురం రోడ్డు నందు సర్వేనెంబర్ 411 లో కబ్జా చేసిన స్థలం ముందు అడ్డు గోడగా ఉన్న బిఎస్ఎన్ఎల్ రూమ్‌ని కూల్చి వేయడమే కాకుండా అక్కడ విద్యుత్ శాఖ వారు ఆర్ అండ్ బి వారి స్థలంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫారం డీపీని తన పలుకుబడితో తాను కబ్జా చేసిన స్థలానికి అడ్డు గోడగా ఉందని చెప్పి పక్కనే ఉన్న మసీద్, స్కూల్ దగ్గరకు మార్చివేసి పిల్లల జీవితాలతో చెలగాటాలు ఆడుతున్నాడు. గుత్తిలో చాలా అక్రమాలకు ముందు అడుగులో ఉన్నాడు. విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్‌గా పని చేసే వ్యక్తికి ఇన్ని రూ.కోట్లు ఆస్తులు ఎలా వచ్చినాయి. మున్సిపాలిటీ వారు సర్వే చేసి అతను కట్టిన షాపింగ్ కాంప్లెక్స్ షట్టర్ వరకు కబ్జాకి గురైంది అని చెప్పి నోటీసు కూడా జారీ చేశారు.

కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన స్థలాన్ని కబ్జా చేసినాడు. ఇంతవరకు ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదు. వెంటనే జిల్లా కలెక్టర్, బిఎస్ఎన్ఎల్ అధికారులు మున్సిపాలిటీ వారు, రెవెన్యూ వారు, భారత రాష్ట్రపతి పేరుమీద ఉన్న స్థలాన్ని కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ కట్టుకున్న వారిపైన చర్య తీసుకుని కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రభుత్వ స్థలాలని కాపాడి నాగేంద్ర ప్రసాద్ పై చట్టరితే చర్యలు తీసుకుని విధులనుంచి తొలగించాలని చెప్పి ప్రజానికం కోరుతున్నారు.



# 69 మందికి రూ.45 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

**హిందూపురం మేజర్ న్యూస్:** అనారోగ్యానికి గురై ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటుందని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద 69 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 45 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బాధితుల ఆరోగ్య పరిస్థితి తెలసుకున్నారు. కొంతమంది ప్రమాదాల గురై మరి కొంతమంది అనారోగ్యానికి గురై లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న తమకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కింద సహాయం అందించి ఆదుకోవడం చాలా సంతోషమని బాధితులు పేర్కొంటూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

# సనపగ్రామంలో కనకదాసు విగ్రహానికి భూమి పూజ



**ఆత్మకూరు మేజర్ న్యూస్:** బీసీ కురుబ కులస్తుల ఆరాధ్య దైవం కనకదాసు విగ్రహం ఏర్పాటు చేసేందుకు సనప గ్రామ కురుబ పెద్దలు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు మండలం సనప గ్రామంలో కురుబ వీధుల నడిబొడ్డున ఆదివారం ఉదయం కురుబ కులస్తుల ఆరాధ్య దైవం కనకదాసు గ్రహణ ఏర్పాటు చేసుకుని గ్రామ కురుబ కుల పెద్దలు సంఘిటితంగా ఏకమై, శ్రీ కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించుకుని, కనదాసు విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుబకుల పెద్దలు, కురుబ యువత, రాజకీయ పార్టీలకతీతంగా కురుబ కులస్తులందరూ పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

## తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకో



అనంతపురం మేజర్ న్యూస్: రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరులపై కొంత మంది లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, గతంలో ఎవరి మోచేయి నీరు తాగారో గుర్తు పెట్టుకుని మాట్లాడాలని వైసీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లే మంజునాథ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచినందుకే నియోజకవర్గంలో 8 మంది బీసీలకు జెడ్పీటీసీ, ఎంపీపీ పదవులు ఇచ్చారని, 6 బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు పదవులు ఇచ్చి బీసీల మనసులో చిరస్తాయిగా నిలబడిన వ్యక్తి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. కురుబలు, వాల్మీకుల కులంలో చిరస్థాయిగా తోపుదుర్తి కుటుంబం నిలిచిపోయిందన్నారు. ప్రకాష్ రెడ్డి ఏనాడు ఎవరికి ఎంపీ టికెట్ ఇస్తామని వాడుకోలేదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. విలువలు విశ్వసనీయత రాజకీయలు చేశారు తప్ప, ఏనాడు మీలాంటి నీతిమాలిన రాజకీయలు చేయలేదన్నారు. గెలిచారు.. అభివృద్ధి చేయండి.. అంతేకానీ, పెయిడ్ ఆర్టిస్టులతో లేనిపోని ఆరోపణలు చేయిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. 2019లో బీసీల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.

# అసత్య రాజకీయాల మానుకో..!

**మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిపై టీడీపీ నాయకుల ఆగ్రహం**



కూడేరు మేజర్ న్యూస్:- ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని కూడేయు మండలం స్థానిక మండల కేంద్రంలోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం ప్రాంగణం యందు ఓరుగంటి వారి అన్నదాన సత్రం యందు తెలుగుదేశం పార్టీ మండల కమిటీ కన్వీనర్ చోళ సముద్రం మురళి అధ్యక్షతన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మురళి మాట్లాడుతూ వైకాపా నాయకులు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎన్డీఏ కూటిమి పార్టీ నాయకులపై, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులపై అసత్య ఆరోపణలు చేసి నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు. వారు వైకాపా ప్రభుత్వంలో ఏమి చేసినది, ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ బ్రాహ్మణ ప్రజలకు తెలుసని, వైకాపాని అడ్డం పెట్టుకొని, నీవు నీ కుమారుడు ఎంత దౌర్జన్యాలకు పాల్పడ్డారని, తెదేపా నాయకులను ఇబ్బందులకు గురిచేసి అక్రమ కేసులో బనాయించిన విషయం గుర్తుకు రాలేదా అని విశ్వేశ్వర్ రెడ్డి, ప్రణయ్ రెడ్డిని ప్రశ్నించారు. కూడేరు అప్గ్రేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజుపై లేనిపోని ఆరోపణలు చేసి పయ్యావుల సోదరులపై బురద జల్లడం తగునా అన్నారు. నాలుగు రోజులు క్రిందట ముద్దాలపురం గ్రామానికి చెందిన పూజారులు అనే వారి 10 కుటుంబాలు వైకాపా వీడి టీడీపీలోకి పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేరడం జరిగినది. అది జీర్ణించుకోలేక పోతున్నావన్నారు. అదేవిధంగా ఆ పార్టీ మారిన తర్వాత పూజారి కుటుంబ సభ్యులలో ఒక వ్యక్తి సిఐ రాజు గతంలో ఎస్సైగా బాగా పరిచయం ఉన్న వ్యక్తి సిఐను కలిసి వారి కుటుంబ సభ్యులు అందరూ పరిచయం ఉండటంతో ఆ వ్యక్తి కూతురు పుట్టినరోజు కావడంతో సిఐ రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు చేసుకోవడం జరిగింది. వేడుక సందర్భంగా అక్కడ ఉన్న వారి బంధువులకు అక్కడకి వచ్చిన వారికి కేక్‌ను పంచడం జరిగిందని, టీడీపీ నాయకులకు వారు కేక్ కట్ చేసి తినిపించారు అంటూ.. అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని లేనివి ఉన్నట్లు ఆరోపణలు చేస్తున్నావన్నారు. ఇప్పటి వరకు పయ్యావుల కేశవ్‌పై ఉరవకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నిసార్లు పోటీ చేసి ఎన్నిసార్లు గెలిచావని ప్రశ్నించారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు నీవు అదే పోలీసు అధికారులకు కేక్ కట్, చేసి నీ కుమారుడు మీ కుటుంబ సభ్యులు తినిపి లేదా, అంటే నీకు ఒక న్యాయము ఇప్పుడుండే ప్రభుత్వానికి ఒక న్యాయమా, నీవు చేసింది తప్పు కాదా అని నిలదీశారు. అనంతరం మండల నాయకులు పుట్టానరేష్, కూడేరు సర్పంచ్ లలితమ్మ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో కూడేరు మండలంలో భూ కబ్జాదారులు అంటేనే కేరాఫ్ విశ్వేశ్వరరెడ్డి, కుమారుడు ప్రణయ్ రెడ్డి అని నియోజకవర్గ వ్యాప్తంగా అందరికీ తెలుసన్నారు. వాటికి నిదర్శనం కమ్మూరు సర్వే నెంబర్ 551.552.553 లో భూమి 12.50 సెంట్లను అనంతపురంకు చెందిన సురేష్ బాబు భార్యది కాదా.. వారి భూమి మీ కుమారుడు ప్రణయ్ రెడ్డి వారి స్నేహితుడు పేరు మీద ఏ విషయము తెలియని ఆమెను అడ్డు పెట్టుకొని అక్రమంగాని రిజిస్ట్రేషన్ చేయించాలేదా అని ఆగ్రహించారు. ఆ కేసులో మీ కుమారుడు కొందరు మండల వైకాపా నాయకులకు కలిసి కబ్జా చేసినది మీరు కాదా. మీ అనుచరులపై వారి మీద కేసు పెట్టడం జరిగింది. ఆ కేసులో నీ కుమారుడు కొందరిని తప్పించేందుకు కలగళ్ల గ్రామానికి చెందిన ఒకరిని జైలుకు పంపలేదా.. అలాగే ఆరవకూరు గ్రామంలో మీ పార్టీకి చెందిన ఒక వికలాంగుడు పొలంలో కబ్జాదారుల కోసం నీ కుమారుడు కొమ్ముకాయలేదా అన్నారు. వారు కుటుంబ సభ్యులు మీ పార్టీ అధినాయకుడు జగన్‌ను కలిసి మాకు న్యాయం చేయాలని కోరలేదా అని ప్రశ్నించారు. అలాగే గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా ఇప్పేరు శివమ్మాపై అనవసరముగా అప్పుడు ఉన్న పోలీస్ అధికారులతో కేసులు బనాయించలేదా అని అన్నారు. ఇలా మహిళలపై ఎన్నో కేసులు పెట్టలేదా అని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలం ముఖ్య నాయకులు, మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, సర్పంచ్ లలితమ్మ, బాటా వెంకటేష్, బొమ్మయ్య, అరవకూరు పుట్టా నరేష్, భాస్కర్ గౌడ్, అరవకూరు ప్రసాద్, మరుట్ల రవి, జయరాం చౌదరి, శ్రీధర్ నాయుడు, వడ్డే రాజు, అంకె ఎర్రి స్వామి, రాజశేఖర్, చంద్రబాబు నాయుడు, చింతల నాయుడు, ముట్టాల అక్కలప్ప, గొల్ల వెంకటేష్ యాదవ్, ఎద్దుల సుధాకర్, గోసుల సత్యమయ్య, కలగళ్ల హనుమంతు, ఈశ్వరయ్య, జల్లిపల్లి చంద్ర,గ్యాస్ శివ, కొడిమిమలోబులు. నారాయణపురం లక్ష్మన్న, చిన్న ఈశ్వరయ్య, రవి తదితరులు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



గత వైకాపా ప్రభుత్వంలో విశ్వేశ్వరరెడ్డి పోలీసులతో కలిసి స్వీట్లు పంచుకున్న దృశ్యం (పాతచిత్రం)

## ఘర్షణలో గాయపడిన వారికి ఎమ్మెల్యే పరామర్శ

**రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండలం కెంచానపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం యాదవకులస్థులు జరుపుకుంటున్న ఆవులదేవర సందర్భంగా యాదవులు, వాల్మీకులకు జరిగిన చిన్నపాటి వాగ్వివాదం రెండు వర్గాలు కొట్టుకునే స్తాయికి చేరుకుంది. ఈ ఘర్షణలో ఇరువర్గాలకు చెందిన 8 మంది గాయపడి, రాయదుర్గం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసుల ఆదివారం పరామర్శించారు. వైద్య సేవల గురించి ఆరాతీశారు. గాయాలబారిన పడిన వారికి సక్రమంగా వైద్యం అందించాలని ఆయన వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ హనుమంతు, ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.**

## డీఎస్పీ ఆఫీసు ముందు ఆత్మహత్యాయత్నం



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** కళ్యాణదుర్గం మండలం కుర్లపల్లికి చెందిన గుడ్డెప్ప గారి అశోక్ స్వయాన అతని మామ గాలి ఆంజనేయులు (భార్య తండ్రి)కు సుమారు మూడు సంవత్సరాల క్రితం రూ.18 లక్షలు అప్పుగా ఇచ్చాడు. కంబదూరు మండలం ఐపార్లపల్లికి చెందిన భం భం స్వామి ఏ రామకృష్ణ స్వామి మధ్యవర్తిగా ఉన్నాడు. అయితే... అశోక్ మామ గాలి ఆంజనేయులు ప్రస్తుతం చనిపోయాడు. అతని భార్య లక్ష్మీ దేవి అనంతపురంలోని రుద్రం పేట ఏరియాలో నివాసం ఉంటోంది. అప్పు ఇచ్చిన డబ్బులు కోసం అత్త వద్దకు వెళ్ళి ఇవ్వమని అడిగాడు. అక్కడ డబ్బులు ఇవ్వలేదు... న్యాయం జరగలేదని అనంతపురం డీఎస్పీ ఆఫీసు ముందర వచ్చి రోడ్‌కు అడ్డంగా కూర్చొని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించారు. ఈ విధంగా వారి స్వప్రయోజనాల కోసం రోడ్‌కు అడ్డంగా కూర్చొని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నము చేసిన ఇద్దరి దంపతులపై చట్టప్రకారం కేసు నమోదు, చేసినట్లు టూటౌన్ సీఐ శ్రీకాంత్ తెలియజేశారు. ఎవరైనా కానీ వారి స్వప్రయోజనాల కోసం ఇలా చేయడం చట్టవిరుద్ధం... ఏదైనా పోలీస్ స్టేషన్ ద్వారా గాని కోర్టు ద్వారా గానీ చట్ట పరిధిలో సమస్యను పరిష్కారం చేసుకోవాలని అనంతపురం టూటౌన్ సి.ఐ తెలిపారు.

## కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో సదాశివన్ పాత్ర చెరిగిపోనిది



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం, విసర్తింప చేయడంలో కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ పాత్రలో చెరిగిపోలేనిదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ వర్ధంతిని ఆదివారం అనంతపురము రూరల్ మండలం ఆకుతోటపల్లిలోని సమతాగ్రామ్‌లో ఆయన స్థూపం వద్ద సీపీఐ మండల కార్యదర్శి జి.నరేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలుత సదాశివన్ చిత్రపటానికి సీపీఐ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ.. కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ చిన్న వయస్సులోనే కమ్యూనిస్టు పార్టీలో చేరి పేదరిక నిర్మూలన, భూస్వామ్య పెత్తందారుల దోపిడిలు, అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. విద్యార్థుల చదువుల కోసం జిల్లా కేంద్రంలో హాస్టల్‌ను ఏర్పాటు చేసి.. రైతుల నుంచి ధాన్యం సేకరించి నడిపారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జాఫర్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డి, ప్రముఖ న్యాయవాది రవీంద్రనాథ్, డాక్టర్ భాను కిరణ్ అజయ్, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, శ్రీరాములు, కత్తి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శప్రాయుడు ఐదుకల్లు సదాశివన్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పేదవాడి సమస్యను పాలక వర్గాల దృష్టికి తీసుకెళ్లే గొంతుకగా పనిచేసిన కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ అన్నారు. ఆదివారం నగరంలో సిపిఐ జిల్లా కార్యాలయంలో నగర కార్యదర్శి ఎన్.శ్రీరాముల అధ్యక్షతన ఐదుకల్లు సదాశివన్ వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత సదాశివన్ చిత్రపటానికి సిపిఐ, రైతు సంఘం, ఏఐటియుసి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ పదవులు కాదు సమాజంలో మార్పు కోసం పని చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన వారిలో ఐదుకల్లు సదాశివన్ ఒకరిని గుర్తు చేశారు. వారి కుటుంబ సభ్యులు కూడా పార్టీకి సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుకు నాటి కమ్యూనిస్టుల ఉద్యమాలే స్ఫూర్తిదాయకమని ప్రతి ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మేనిఫెస్టో తయారీలో మనం సూచించిన పథకాలనే పెడుతున్నారని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు జిల్లాలో భూస్వాముల ఆధీనంలో ఉన్న మిగులు భూములు అర్హులైన పేదలకు దక్కాలనే నినాదాన్ని సదాశివన్ నిజం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, సదాశివన్ తనయుడు రవీంద్రనాథ్, సిపిఐ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శులు సి. మల్లికార్జున, జె.రాజారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి, వికె. ట్రస్ట్ అధ్యక్షులు వి.కె.రంగారెడ్డిలు, న్యాయవాది వేణుగోపాల్, డాక్టర్ చెన్నకేశవులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యులు సి.లింగమయ్య బి.రమణయ్య,శ్రీశైలం రాజేష్ గౌడ్, జాన్సన్ బాబు, సంతోష్ కుమార్, ఈ.కుల్లాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లితండ్రులతో ఆత్మీయ సమావేశం



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని హిందూపురం ప్రధాన రహదారి వద్ద ఉన్న ఉదయ్ అకాడమీ 2025- 26 విద్యా సంవత్సరం జూన్ నెల నుండి శ్రీ ఉదయ్ అకాడమీ ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థుల కొరకు ట్యూషన్స్ నిర్వహిస్తున్నామని కరస్పాండెంట్ గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం శ్రీ ఉదయ్ అకాడమీ లో విద్యార్థుల తల్లితండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హిందూపురం పట్టణానికి చెందిన శ్రీ శేఖర్ అకాడమీ కరస్పాండెంట్ చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తల్లితండ్రులు పిల్లలకు క్రమశిక్షణ, విద్యతో కూడిన విలువలు ఎలా నేర్పించాలి వారిలో క్రమశిక్షణను ఎలా పెంపొందింపచేయాలి అదేవిధంగా విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తిని మరియు పిల్లల పెంపకం పట్ల తల్లిదండ్రులకు వారు అవగాహన కల్పించారు. అనంతరం శ్రీ ఉదయ్ అకాడమీ కరస్పాండెంట్ గోపాలకృష్ణ అదే విధంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు కలిసి శ్రీ శేఖర్ అకాడమీ కరస్పాండెంట్ చంద్రశేఖర్ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తల్లితండ్రులు, విద్యార్థులు, అకాడమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐదుకల్లు సదాశివన్ 37వ వర్ధంతి

**స్వతంత్ర సమరయోధులుగా హరిజన ఉద్యమ నాయకులుగా, ఐ ఎస్ ది ప్రముఖ స్థానం**

**వేల ఎకరాల శివాయ జమ భూమిని పేద ప్రజలకు పంచడంలో కీలకపాత్ర**

**సిపిఐ నాయకులుగా, ఎమ్మెల్సీగా జిల్లా ప్రజలకు విశేష సేవలు అందించారు**

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** స్వతంత్ర ఉద్యమ నాయకులు, హరిజన ఉద్యమ నిర్మాత, వేల ఎకరాలు శివయజమా భూమిని పేద ప్రజలకు పంచిన భూ పోరాట యోధులు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ అని నియోజకవర్గ కార్యదర్శి జి. గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు అన్నారు. మాజీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ 37వ వర్ధంతి సందర్భంగా ఆదివారం కళ్యాణదుర్గంలోని సిపిఐ ఆఫీస్ నందు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉద్యమానికి స్ఫూర్తి కలగజేయడం ఆ మహా వ్యక్తికే సాధ్యమైంది అన్నారు. హరిజన హాస్టల్ ను స్థాపించి బహుజనులకు విద్యను అందించిన ఘనత సదాశివన్ దే అన్నారు. ఆయన మేనేజర్ గా స్థాపించిన కేశవ విద్యానికేతన్ ను డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు అన్నారు. రైతాంగ సమస్యల పైన ఎన్జీ రంగాతో కలిసి రైతుల తో అనేక సదస్సులు నిర్వహించారు అన్నారు. జిల్లాలో మొదటిసారి కమ్యూనిస్టు సభ్యత్వం స్వీకరించిన వ్యక్తి కామ్రేడ్ ఐదుకల్లు సదాశివను అన్నారు. కామ్రేడ్ సదాశివన్ జాతీయ ఉద్యమంలో నాలుగు సంవత్సరాలకు పైగా జైలు జీవితం గడిపారు అన్నారు. బళ్లారి అలిపుర జైలులో జాతీయ ఉద్యమ నాయకులు రాజాజీ, భగత్ సింగ్ అనుయాయులు మహావీర్ సింగ్ తో పరిచయాలు ఏర్పడ్డాయి అన్నారు. పేరూరు, బైరవాణి తిప్ప, చన్నరాయగుడి, పెన్నా ముకుధ్వతి, ప్రాజెక్టుల కోసం రైతు ఉద్యమాలను నిర్మించారు అన్నారు. ఇంతటి మహనీయుని ఆశయ సాధననే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్, తిమ్మప్ప, మారుతి ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి పవన్, గోపి, మోహన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఐదుకల్లు సదాశివణ్ కు ఘనంగా నివాళులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్వతంత్ర సమరయోధుడు ఐదుకల్లు సదాశివన్ గొప్ప పోరాటయోధుడని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. ఆయన 37వ వర్ధంతిని ఆదివారం ఉరవకొండలో సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జె. మల్లికార్జున మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, హరిజనోద్యమ నాయకుడిగా, ప్రజాసేవకుడి గా, కమ్యూనిస్టుగా సదాశివన ఎంతగానో సేవలు అందించారన్నారు. జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ఐదుకల్లు సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆయన ఆశయాలను యువ కమ్యూనిస్టులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు సుల్తాన్, గన్నే మల్లేష్, పురిడి తిప్పయ్య సుబ్రహ్మణ్యం, రాజు, తోపుడు బండ్లు యూనియన్ నాయకులు చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కావాలనే ఆశను చిదిమేస్తున్నారు

### వైయస్సార్సీపి కళ్యాణదుర్గం సమన్వయకర్త వైయస్సార్సీపి తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డాక్టర్ కావాలనే పేద, సామాన్య వర్గాలకు చెందిన విద్యార్థుల ఆశలను కూటమి ప్రభుత్వం చిదిమేస్తుందని వైయస్సార్సీపి కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య దుయ్యబట్టారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రను ప్రజలకు వివరించాలనే ఆలోచనతో పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు దొడగట్ట గ్రామంలో రచ్చబండ–కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు తలారి రంగయ్య మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మొదటి సంతకం చేశారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ దొడగట్ట నారాయణ, దొడగట్ట కిష్టప్ప అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు ప్రజలకు హామీలు నెరవేర్చక పోగా గత ప్రభుత్వం అందజేసిన సదుపాయాలను కోత విధిస్తుందన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి చేస్తున్న కుట్రల్లో భాగమే పీపీపీ విధానమని వివరించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంతో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ తలారి రాజ్ కుమార్, కౌన్సిలర్ తిరుమల వెంకటేశులు కళ్యాణదుర్గం టౌన్, రూరల్ కన్వీనర్లు ఐ సుధీర్, గోళ్ళ సూరి, శెట్టూరు బ్రహ్మసముద్రం కన్వీనర్లు ఎం ఎస్ హనుమంతరాయుడు, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పి హనుమంతరెడ్డి, జిల్లా కార్యదర్శి యర్రంపల్లి కృష్ణమూర్తి, మునిసిపల్ విభాగం అధ్యక్షులు దొడగట్ట మురళి, యూత్ వింగ్ అధ్యక్షులు చరణ్, వికలాంగుల విభాగం అధ్యక్షులు కురుబ పాతలింగ స్థానిక వైసీపీ నాయకులు అనిల్, పోలార్పు వేణు, నరేష్, వేముల గిరి బాబు, కొంగరి నాగరాజు, తంజిల్ భాషా, గోపాల్, వేమల శీన తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్ నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ ఎర్రితాత ఆలయ ప్రాంగణంలో జరిగిన వైఎస్ఆర్సీపీ యువజన విభాగం నాయకుడు పూల ప్రసాద్ మేనల్లుడు సాయినాథ్ వెడ్స్ లోహిత వివాహ వేడుకలకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి తనయుడు నియోజకవర్గ యువనేత ప్రణయ్ రెడ్డి మరియు బెలుగుప్ప మండల వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. యువనేత ప్రణయ్ తో వైసిపి నాయకులు త్రిలోక్ రెడ్డి, శ్రీనివాస్, శివలింగప్ప, మచ్చప్ప, రామిరెడ్డి, శ్రీనివాసులు, సురేష్, భాస్కర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కర్ణాకర్, పాతన్న, వెంకటేశులు, తిమ్మారెడ్డి, బాబు రెడ్డి, పురుషోత్తం రాజు, నరిగన్న, ఎర్రి స్వామి, జగన్ రెడ్డి, నరసింహారెడ్డి, ప్రసాద్ రెడ్డి, వన్నూరు స్వామి, గాజుల రాము, తిమ్మరాజు, తిప్పేస్వామి,శ్రీనివాస్ నాయక్, సుంక నాయక్, తిప్పు నాయక్, తదితరులు కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు.



## రామ గౌని వారి వివాహంలో పయ్యావుల శ్రీనివాసులు హాజరు..

### నూతన వధూవరులను ఆశీర్వదించిన పయ్యావుల బ్రదర్స్..

**కూడేరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కూడేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రామ గౌని జయప్రకాష్ గౌడ్, నాగలక్ష్మి వీరు పెద్ద కుమార్తె లిఖిత వివాహం అంగరంగ వైభవముగా కూడేరు టిటిడి కళ్యాణ మండపం యందు వివాహ మహోత్సవం జరిగినది, వివాహ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి. పాల్గొని నూతన వధూవరులనుఆశీర్వదించారు పెండ్లికుమార్తె లిఖితను, పెండ్లి కుమారుడు విజయ భాస్కర్ గౌడ్ ను పయ్యావుల శ్రీనివాసులు నూతన వధువులను ఆశీర్వదిస్తూ నూరేళ్లు పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నూతన దాంపత్య జీవితం కొనసాగాలని దేవతలను కోరుతూ వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, పలు రాజకీయ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు వారి సమస్త బంధుమిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వదలను ఆశీర్వదించారు.

## పలు శుభ కార్యక్రమాలకు హాజరైన మార్కెట్ యార్డు ఛైర్మన్ దండు శ్రీనివాసులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలో నిర్వహించిన పలు శుభ కార్యక్రమాలకు మార్కెట్ యార్డు ఛైర్మేన్ దండు శ్రీనివాసులు హాజరయ్యారు. శింగనమల గ్రామానికి చెందిన బోయ వీరాంజనేయులు కుమార్తె పావణి వెడ్స్ వీరనారాయణ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా శింగనమల మండలం శివపురం గ్రామానికి చెందిన చిన్న తిరుపతయ్య కుమారుడు లక్ష్మినారాయణ వెడ్స్ భార్గవి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తదనంతరం బుక్కరాయసముద్రం మండలం కొండాపురం మల్లయ్య కుమారుడి వివాహానికి,గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామం గోరకటి వెంకటేష్ కుమార్తె వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. వాళ్ళ వైవాహిక జీవితం సుఖ,సంతోషాలతో ఉండాలని ఆ దేవుడిని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యం. ఆదినారాయణ,దాసరి గంగాధర్, చలమయ్య,చెరువు ఆయకట్టు ఛైర్మేన్ సత్యనారాయణ ,అనిల్,బిసి సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి బండి పరశురాం,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి ,చిన్నజలాలపురం సుధాకర్, బండి వెంకటనారాయణ, ముంతా వెంకటేష్,తరిమెల మహేష్, రాము, చెన్నప్ప, సోమశేఖర్, యోగ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్లో గెలుపొందిన జట్లకు రూ.10వేలు నగదు అందజేసిన ఎస్సై లోకేష్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో గత వారం రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. ఆదివారం ఈ క్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్ మ్యాచ్ కంబదూర్ ఎస్సీ కాలనీ గుండ్లపల్లి కాలనీ జట్ల మధ్య జరిగింది. టోర్నమెంట్ మేనేజ్మెంట్ ఈ ఫైనల్ మ్యాచ్ కు కంబదూర్ ఎస్సై లోకేష్ కుమార్ ను ఆహ్వానించారు. ఎస్సై లోకేష్ కుమార్ ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన ఎస్సీ కాలనీ జటకు పదివేల రూపాయలు బహుమతిని వాళ్ళ అమ్మ ద్వారా గెలుపొందిన జట్లకు అందజేశారు. బహుమతి అందించినందుకు గాను సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ కు వాళ్ళ అమ్మకు బహుమతి తీసుకున్న జట్లు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామిపల్లకి సేనా ఉత్సవం

**ఆత్మకూరు మేజర్ న్యూస్:** భక్తుల ఆరాధ్య దైవం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా శ్రీ స్వాముల వారికి పల్లికి ఉత్సవ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వహణ అధికారి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం శ్రీ స్వాములవారికి పంచామృత అభిషేకం అలంకరణక పూజార్చన మహా నైవేద్యం మహా మంగళహారతి పల్లకి సేవా కార్యక్రమంతో పాటు కుజదోష కాలసర్పదోష నివారణ కొరకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మూలమంత్ర బీజాక్షరహెూ నిర్మించినట్లు ఆలయ నిర్వహణ అధికారి బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారితో పాటు, సిబ్బంది పాల్గొన్నారు. భక్తుల అవసర నిమిత్తం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అన్నదాన కమిటీ వారి చే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ఉద్యోగుల పక్షాన ఉంటుంది

**20 ఏళ్ల పంచాయతీ కార్యదర్శుల నిరీక్షణకు తెరదించింది**

**ఇది గ్రామాభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వం.. ఎమ్మెల్యే పరిటాల సునీత**

**తాజాగా ప్రభుత్వ నిర్ణయంపై పంచాయతీ కార్యదర్శుల హర్షం**

**ఎమ్మెల్యే సునీత సమక్షంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం**



**చెన్నై కొత్త పల్లి :( మేజర్ న్యూస్)** 20 ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తాజాగా క్యాబినెట్ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ రాప్తాడు నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే పరిటాల సునీత క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అక్కడ ఎమ్మెల్యే సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంపై పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. 20 ఏళ్లుగా తాము పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నామని.. తమకు ఇప్పటికైనా న్యాయం జరగబోతోందని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాభివృద్ధి కోసం పని చేస్తోందని అన్నారు. తాజాగా క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి 13వేల 351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర గ్రామ పంచాయతీలుగా మార్చే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. గతంలో పంచాయతీలను 7వేల 244 క్లస్టర్లుగా గుర్తించారని.. ఇకనుంచి ప్రతి పంచాయతీ స్వతంత్ర పంచాయతీగా కొనసాగనుందన్నారు. ఇప్పటికే పంచాయతీల పునర్విభజన కోసం నియమించిన కమిటీ 13వేల 351 పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా విభజించిందని.. రూర్బన్, గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 పంచాయతీలుగా గుర్తిస్తారన్నారు. అధిక జనాభా, ఆదాయం కలిగిన 359 గ్రామ పంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా గుర్తించి, వాటికి అధికారులుగా గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించి నియమిస్తారన్నారు. ఇకనుంచి పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులు(పీడీఓ) గా పిలవనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక సంస్కరణలు చేస్తోందన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఒక్కరు మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఉద్యోగుల పక్షాన ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందన్నారు. అదే సమయంలో ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ముఖ్యంగా పారిశుధ్యం, వీధిలైట్లు వంటి వాటి మీద ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో గ్రామాల్లో మరింత అభివృద్ధి చూస్తారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## ప్రధాని మోడీ ఫోటో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ ఏర్పాటు చేయాలి... బీజేపీ శ్రీనివాసరెడ్డి

**శింగనమల,మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఫోటో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోను ఉంచేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శింగనమల నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి తెలియజేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రధాని మోడీ ఫోటో ప్రతి తహశీల్దార్ కార్యాలయంలోను,ఎంపీడీఓ ఆఫీస్ , సచివాలయం,రైతు సేవా కేంద్రం,ప్రభుత్వ వైద్యశాల ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోను ఉంచాలని తెలిపారు. మోడీ మూడుసార్లు గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారని తెలిపారు. దేశానికి



మూడవసారి ప్రధానమంత్రిగా పనిచేస్తున్నారని అన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంతో పాటు పేందుకు జీఎస్టీ 18 శాతం,24 శాతం ఉన్న జీఎస్టీలను ఐదు శాతానికి తగ్గించి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లోమడ రాము, బంగారు గౌడ, స్వరూప్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శుల పదోన్నతులపై హర్షం

**ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కార్యాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** 20 ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తాజాగా క్యాబినెట్ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ రాప్తాడు నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులు ఆదివారం నగరంలోని ఎమ్మెల్యే పరిటాల సునీత క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అక్కడ ఎమ్మెల్యే సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంపై పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. 20 ఏళ్లుగా తాము పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నామని.. తమకు ఇప్పటికైనా న్యాయం జరగబోతోందని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాభివృద్ధి కోసం పని చేస్తోందని అన్నారు. తాజాగా క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి 13వేల 351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర గ్రామ పంచాయతీలుగా మార్చే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. గతంలో పంచాయతీలను 7వేల 244 క్లస్టర్లుగా గుర్తించారని.. ఇకనుంచి ప్రతి పంచాయతీ స్వతంత్ర పంచాయతీగా కొనసాగనుందన్నారు. ఇప్పటికే పంచాయతీల పునర్విభజన కోసం నియమించిన కమిటీ 13వేల 351 పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా విభజించిందని.. రూర్బన్, గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 పంచాయతీలుగా గుర్తిస్తారన్నారు. అధిక జనాభా, ఆదాయం కలిగిన 359 గ్రామ పంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా గుర్తించి, వాటికి అధికారులుగా గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించి నియమిస్తారన్నారు. ఇకనుంచి పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులు(పీడీఓ) గా పిలవనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక సంస్కరణలు చేస్తోందన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఒక్కరు మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఉద్యోగుల పక్షాన ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందన్నారు. అదే సమయంలో ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ముఖ్యంగా పారిశుధ్యం, వీధిలైట్లు వంటి వాటి మీద ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో గ్రామాల్లో మరింత అభివృద్ధి చూస్తారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**20 ఏళ్ల తరువాతి జ్ఞాపకాలతో మధురానుభూతులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** తాము చదువుకున్న కళాశాల విద్యార్థులు 20 ఏళ్ల తరువాత కలుసుకోవడం ఓ మధురానుభూతి అయితే, అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనందడోలికల్లో మునిగిపోయి తీయని అనుభూతి పొందారు అలనాటి విద్యార్థులు. స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2003 నుండి 2006 వరకు డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తదుపరి ఆదివారం ఏర్పాటు చేసిన గెట్ టుగెదర్ ద్వారా కలుసుకున్నారు. ప్రస్తుత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అధ్యక్షతన తమ భవిష్యత్తుకు మార్గదర్శకులైన అధ్యాపకులను శాలువాలు కప్పి సన్మానించి, విద్యార్థులు తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాల జీవితాన్ని నెమరు వేసుకోవడం కోసం మరొక్కసారి కళాశాలలో వేదికను ఏర్పాటు చేసుకోవడం ఆనందదాయకమన్నారు. విద్యార్థుల జీవితాల్లో డిగ్రీ కళాశాల లో చేసిన విద్యాభ్యాసం మరువలేనిదన్నారు. అప్పటి కళాశాల ప్రిన్సిపాల్ వైఎస్ బాబు, అధ్యాపకులు కోటేశ్వర రావు, భీమలింగయ్య, రామాంజినేయులు, ఎర్రిస్వామి, కోదండరాములు, మాధురిలు తమ బోధనా అనుభవాలను గుర్తు చేసుకుంటూ, అప్పటి తమ శిష్యులు ప్రస్తుతం వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడిన విషయాన్ని తెలుసుకుని తన్మయత్వం చెందారు. అత్యంత ఆనందమయమైన, గౌరవప్రదమైన వృత్తి ఏదైనా ఉందంటే అది ఆధ్యాపక వృత్తి మాత్రమే అంటూ సంతోషించారు. విద్యార్థులతో కలిసి అప్పటి అనుభూతులను పంచుకుని వారు కూడా 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం వీరికలయికకు గుర్తుగా సభికుల హర్షధ్వానాల మధ్య కళాశాల ప్రధాన ద్వారం ముందు ఏర్పాటు చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పాలరాతి విగ్రహాన్ని నాటి , నేటి అధ్యాపకుల చేత ప్రారంభింపజేశారు. అలాగే తమ బ్యాచ్ తరపున కళాశాల గ్రంధాలయానికి వివిధ పోటీలకు అవసరమైన పుస్తకాల సమకూర్చడానికి హామీ ఇచ్చారు. ఇతర అత్యవసరమైన సదుపాయాల ఏర్పాటుకు తమ వంతుగా సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలియజేశారు. కార్యక్రమాల అనంతరం అందరూ కలిసి భోజనాలు చేసి, చిలిపి ప్రశ్నలు, చిలిపి చేష్టలతో 20 ఏళ్ల కిందటి విద్యార్థులుగా మారి కుశల పరిచయాలు, అప్పట్లో ఎవరెవరు ఎలా ఉండేవారో ఆటపట్టిస్తూ సాయంత్రం వరకు సరదా, సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కిరణ్, గురుమూర్తి, గోవర్ధన్, వినోద్ కుమార్, ప్రశాంత్, మల్లికార్జున, పాండురంగతో పాటు పూర్వ విద్యార్థులు ఇక్బాల్, ఎస్. రఘు, హజరతయ్య, పరమేశ్వరప్ప, రాజేష్, రుద్ర, లింగన్న, అనిల్, నాగలక్ష్మి, స్రవంతి, భారతి, చంద్రకళ, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి లో ఘనంగా వాల్మీకి జయంతి..



జ్యోతులు మోసిన మహిళలు....

కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు, వైసిపి నాయకులు...

**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లేపాక్షిలో వాల్మీకులు వాల్మీకి జయంతి సందర్భంగా వేడుకలు జరుపుకున్నారు. పాత లేపాక్షిలో ఉన్న వాల్మీకి విగ్రహానికి మొదట వాల్మీకులు పూజలు నిర్వహించారు. తర్వాత భక్తిశ్రద్ధలతో జ్యోతులను మోయడం జరిగింది. ఉపవాస దీక్షలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత వాల్మీకి విగ్రహం వద్ద నుండి నంది విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లారు. ఆ తర్వాత కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ వాల్మీకులు అన్ని రంగాల్లో



ఎదగాలన్నారు , సమాజంలో వాల్మీకుల అంటే ఒక గుర్తింపు ఉందని ఆ గుర్తింపును మరింత ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు, ఎస్సీ ఎస్టీ జాబితాలో వాల్మీకులను గుర్తించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్, కన్వీనర్ అభిలాష్, సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, అరుణ, గలిబిపల్లిశివశంకర్ తదితరులు పాల్గొన్నారు , వైసిపి కన్వీనర్ నిసార్, వైస్ ఎంపీపీ అంజీనరెడ్డి, చలపతి, మాధవ రెడ్డి, బిజెపి నాయకులు నరసింహ మూర్తి, జనసేన నాయకులు బాలాజీ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు, వాల్మీకి సోదరులు అంజి, గోవిందు, మూర్తి, సందీప్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్సీపీ సమన్వయకర్తను కలిసిన సోషియల్ మీడియా సభ్యులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిని సోషియల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి నుంకేష్, నియోజకవర్గ కన్వీనర్ రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోషియల్ మీడియా సభ్యులు ఆదివారం బెంగుళూరు లో కలిశారు. అనారోగ్యం కారణంగా బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొంది డిస్చార్జ్ అయిన మెట్టు గోవిందరెడ్డిని ఆయన స్వగృహంలో వారు కలిసి త్వరగా కోలుకోవాలని కోరుతూ పరామర్శించారు. అనంతరం వైఎస్సార్సీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డిని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ బొమ్మనహాళ్ మండల కన్వీనర్ రామాంజినేయులు, నాయకుడు లోకేష్ గౌడ్, సర్పంచ్ కృష్ణ. గుమ్మగట్ట మండల ప్రధాన కార్యదర్శి గొల్ల రాజప్ప, కణేకల్లు సోషియల్ మీడియా కన్వీనర్ శివయ్య, నియోజకవర్గ కో కన్వీనర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ పరిధిలో 10 సంవత్సరాల బాలుడు అదృశ్యం తల్లిదండ్రుల ఫిర్యాదు

### మేరకు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్న రూరల్ సీఐ శేఖర్!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని కొడిమి సమీపంలోని దర్గామిట్టలో నివాసముంటున్న దంపతులకు ముగ్గురు పిల్లలు వారిలో ఇద్దరు పిల్లలని పెద్దవాడు ఉరవకొండ హాస్టల్ కు తీసుకెళ్తూ ఉండగా నిన్నటిదినం చివరి బాలుడు రామాంజనేయులు10.సం. తాను స్కూల్ కి వెళ్ళనని మొరాయించాడు అయితే నువ్వు ఇంటికి వెళ్ళిపోమని రాచన్న పల్లి వద్ద వదిలేశాడు .రామాంజనేయులు ఇంటికి వెళ్లకుండా ఎక్కడికో వెళ్లిపోయాడు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు రూరల్ సీఐ తెలియజేశారు

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామిపై ఆరోపాలు తగవు : సర్పంచ్ తిప్పేస్వామి



**అమరాపురం మేజర్ న్యూస్ :** అమరాపురం మండల పరిధిలోని హేమావతి గ్రామ పంచాయతీ సర్పంచ్ తిప్పేస్వామి మరియు నాయకుల తరపున విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. గతంలో వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు స్వలాభం పొందినటువంటి వ్యక్తులు నేడు టిడిపిలో చేరి వారి డైరెక్షన్లో నటన చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి నమ్మకం ఉండడంతోనే నేడు రాష్ట్ర వైఎస్సార్సిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగిందని, మీలాంటి కుళ్ళు కుతంత్రాలు అతనికి ఏమి చేయలేవని జోష్యం చెప్పారు. అదేవిధంగా ఆయనను ఎంపిక చేసినందుకు వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు హేమావతి వైకాపా నాయకుడు, సర్పంచ్ తిప్పేస్వామి పేర్కొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని చిన్న పోలమడ గ్రామ పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న నలుగురిని రూరల్ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ.8,370 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్టు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## టపాసుల దుకాణదారులు నియమ నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** టపాసుల దుకాణదారులు నియమ నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి అని రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. దీపావళి పండుగ నేపథ్యంలో టపాసు దుకాణదారుల తో పోలీస్ స్టేషన్ నందు ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు.బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.చిన్న పిల్లలను తపాకాల విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ ఎన్.జి.జి.ఒ అసోసియేషన్ నూతన కమిటీ

**కంబదూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ కంబదూరు యూనిట్ నూతన కమిటీ ఎన్నిక. కళ్యాణదుర్గం ఎన్.జి.జి.ఒ. భవన్ కంబదూరు ఎన్.జి.జి.ఒ. అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా ఉమా మహేష్, ప్రధాన కార్యదర్శిగా సీనియర్ కామ్రేడ్ చల్లా కిషోర్ చౌదరి, ట్రెజరర్ మధు బాబు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ పి. రాజేష్, సవరమ్మా, జి.నరసింహరావు, పి.జాన్సన్, ఎం.ఎల్. సురేష్ బాబు, శివలింగప్ప, శమంతకమణి, రాణి మంజులను కార్యవర్గంలో ఎన్నుకొన్నారు.



ఎన్నికలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ్, జిల్లా ఎన్.జి.జి.ఒ. జీవో అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి చంద్ర మోహన్, వెంకటేష్ బాబు, రవికుమార్, ప్రవీణ్, లక్ష్మి నారాయణ తదితరులు పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.